జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 128 విశాఖపట్నం | శనివారం 23 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కొవిడ్ టీకాపై భయం తొలగించాలి

## 'వ్యాక్సిన్' అనుభవాలు తెలుసుకున్న ప్రధాని



**లఖ్‌నవూ, జనవరి 22 (ప్రజా పాలన) :** కరోనా వ్యాప్తి నిరోధానికి తీసుకొచ్చిన టీకాల సమర్థత, భద్రతపై నెలకొన్న భయాలు, అపోహలను పారద్రోలాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సూచించారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో కరోనా టీకా తీసుకున్న లబ్ధిదారులు, వ్యాక్సిన్ వేసే సిబ్బందితో మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. వారి నుంచి టీకా అనుభవాలను తెలుసుకున్నారు.

"ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ ప్రక్రియ దేశంలో కొనసాగుతోంది. కరోనా పోరులో ముందున్న ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తొలి దశలో టీకాలు తీసుకుంటున్నారు. టీకా సామర్థ్యంపై డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు చెబితేనే ప్రజల్లోకి గట్టి సందేశం వెళ్తుంది. టీకాపై అపోహలను తొలగించండి' అని మోదీ హెల్త్ వర్కర్లను కోరారు.

**ఈ ఘనత శాస్త్రవేత్తలదే..**

ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు, శాస్త్రవేత్తలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజలెవరూ బయటకు రాలేని అత్యవసర పరిస్థితుల్లో మీరు(వైద్య సిబ్బంది) విధులు నిర్వర్తించారు. ప్రజలకు సేవ చేశారు. అందుకే టీకా తీసుకోవడంలో మీరే తొలి హక్కుదారులు. ఇక శాస్త్రవేత్తలు కూడా రేయింబవళ్లు కష్టపడి

మిగతా 2లో..

# వింత వ్యాధిపై సీఎం జగన్ సమీక్ష




**అమరావతి, జనవరి 22 (ప్రజాపాలన) :** ఏలూరు ఉదంతం నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా తాజా వింత వ్యాధి పై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముగ్గురు ఉన్నతాధికారుల బృందాన్ని సంఘటనా ప్రాంతానికి పంపించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లాలో వింత వ్యాధి పై సమీక్ష చేపట్టి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు, పరిసర ప్రాంతాల్లో వింత వ్యాధి బారిన పడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జాతీయ, అంతర్జాతయ సంస్థలు సైతం పరిశోధనలు చేశాయి. వీటి పై పూర్తి స్థాయిలో ఒక స్పష్టత రాకుండానే...మరోసారి జిల్లాలోని భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో వింత వ్యాధి కలకలం రేపుతోంది. వింత వ్యాధితో ఆసుపత్రుల పాలవుతున్న వారి సంఖ్య పెరుగుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మరో వైపు, అదే జిల్లాలోని దెందు లూరు మండలం కొమిరేపల్లిలోనూ ఆ వింత వ్యాధి బారిన పలువురు పడ్డారు. కొమిరేపల్లిలో 13 మంది అస్వస్థకు గురికాగా వారిని ఏలూరు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఈ వింత వ్యాధి పై సమీక్ష నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, కారణాలు, బాధితుల ఆరోగ్య పరిస్థితి పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సీఎమ్ ఆదేశాలతో సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ నేతృత్వంలో వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్, కమిషనర్ కాటమనేని భాస్కర్ హుటాహుటిన గ్రామానికి బయలుదేరి వెళ్ళింది. ఈ ముగ్గురు అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించి సీఎంకు నివేదిక ఇవ్వనుంది.

**అదుపులో పరిస్థితి: ఆళ్ల నాని**

పశ్చిమగోదావరిజిల్లా కొమిరేపల్లిలో పరిస్థితి అదుపులోనే ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు. ఇప్పటివరకు 22 మంది బాధితులు ఆస్పత్రిలో చేరారని.. గ్రామంలో '108' వాహనాలను ఏడు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. 25 మంది ఏఎన్‌మ్‌లు, ఆశావర్కర్లు ఇంటింటికి సర్వే చేస్తున్నారని, రెండు వైద్య శిబిరాలు

మిగతా 2లో..



# మే 29న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక!

## సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయం.. కేంద్రంపై సోనియా విమర్శలు

**న్యూఢిల్లీ, జనవరి 22 (ప్రజాపాలన) :** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోంది. మే 29న అందుకు ముహూర్తం కుదిరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ

మిగతా 2లో..

# ఇంతకన్నా మంచి ప్రతిపాదన లేదు: కేంద్రం




## మళ్లీ అసంపూర్తిగానే ముగిసిన చర్చలు

**న్యూఢిల్లీ, జనవరి 22 (ప్రజాపాలన) :** వ్యవసాయ చట్టాలపై రైతులతో కేంద్రం చర్చలు మరోసారి అసంపూర్తిగానే ముగిశాయి. రైతు సంఘాల ప్రతినిధులతో కేంద్రమంత్రులు నరేంద్రసింగ్ తోమర్, పీయూష్ గోయల్ జరిపిన 11వ విడత చర్చల్లోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో తదుపరి చర్చలకు సంబంధించి తేదీ ఖరారు చేయకుండానే చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఈ సమావేశంలో రైతుల వ్యవహార శైలిపై కేంద్రమంత్రులు అసంతృప్తి వ్యక్తంచేశారు. చట్టంలో లోపం లేకపోయినా ప్రతిపాదనలు చేశామన్న కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి తోమర్.. 18 నెలల పాటు ఈ చట్టాలను ప్రతిష్టంబించే ప్రతిపాదనను మించింది ఏదీ లేదన్నారు. దీనిపై రైతులు నిర్ణయం తీసుకోలేదన్నారు. రైతుల నిర్ణయం చెబితే మళ్లీ చర్చించేందుకు సిద్ధమని పునరుద్ఘాటించారు.

మరోవైపు, 10 నిమిషాల కన్నా మించి చర్చలు జరగలేదని రైతు సంఘాల ప్రతిని ధులు తెలిపారు. తదుపరి చర్చలు కొనసాగుతాయని కూడా తాము అనుకోవడంలేదన్నారు. తాము మాత్రం ఈ మూడు చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసినట్టు చెప్పారు. ఈ రోజు తొలి రౌండ్‌లో పది నిమిషాల కన్నా మించి చర్చలు సాగలేదన్నారు. ఆ తర్వాత కొన్ని గంటల తర్వాత మళ్లీ కేంద్రమంత్రులు వచ్చి ఇంతకన్నా మంచి ప్రతిపాదనలు చేయలేమని చెప్పారని, మాట్లాడుకొని వచ్చి చెబితే తదుపరి సమావేశానికి తేదీ ఖరారు చేస్తామని చెప్పారన్నారు. రిపబ్లిక్ డే రోజున తలపెట్టిన పరేడ్ కోసం పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఆ రోజు శాంతియుతంగా పరేడ్ నిర్వహిస్తామన్నారు. జనవరి 26తర్వాత ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే అంశంపై సమావేశమై చర్చిస్తామన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే ఏ హోదాలో ఉన్నా చర్యలు

## నిమ్మగడ్డ రమేష్



**అమరావతి, జనవరి 22 (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికల తొలిదశ నోటిఫికేషన్ శనివారం విడుదల చేస్తామని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ప్రకటించారు. సీఈసీకి ఉండే అధికారాలే ఎస్ఈసీకి ఉంటాయని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2లో..

# కిడ్నాప్ కేసులో అఖిలప్రియకు బెయిల్ మంజూరు



**హైదరాబాద్, జనవరి 22 (ప్రజా పాలన) :** బోయిన్‌పల్లి కిడ్నాప్ కేసులో అరెస్టయిన టీడీపీ నాయకురాలు, ఏపీ మాజీమంత్రి భూమా అఖిలప్రియకు సికింద్రాబాద్ సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి 17 రోజులుగా చంచల్‌గూడ జైలులో ఉన్న అఖిలప్రియకు కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. రూ. 10 వేల పూచీకత్తుతో పాటు ఇద్దరు ష్యూరిటీ సమర్పించాలని ఆదేశించింది. దీంతో ఆమె రేపు జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు

మిగతా 2లో..

# మమతకు మరో షాక్ :కీలక మంత్రి గుడ్‌బై



**కోల్‌కతా, జనవరి 22 (ప్రజాపాలన) :** పశ్చిమ బెంగాల్‌లో వరుస పరిణామాలు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ని తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టి వేస్తున్నాయి. తాజా కేబినెట్ మంత్రి రాజీవ్ బెనర్జీ తన పదవికి రాజీనామా చేశారు. మంత్రి పదవికి తాను రాజీనామా చేస్తున్నట్టు రాజీవ్ స్వయంగా ట్విటర్‌లో వెల్లడించారు. త్వరలోనే రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న తరుణంలో వరుసగా కీలక? నేతలు పార్టీని వీడటం, అదీ బీజేపీ కండువా కప్పుకోవడం తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఎదురుదెబ్బగా భావించాలి. దోంజూర్‌కు చెందిన తృణమూల్ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అయిన రాజీవ్ బెనర్జీ చాలా కాలంగా అసమ్మతిని వ్యక్తం చేస్తున్న ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా

మిగతా 2లో..

# స్థానిక ఎన్నికలపై జనసేన అధినేత సంచలన వ్యాఖ్యలు



**తిరుపతి, జనవరి 22 (ప్రజా పాలన) :** స్థానిక ఎన్నికలు నిర్వహించడంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటో తనకు అర్థం కావడంలేదని పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కరోనా ఉందని, పంచాయతీ ఎన్నికలు వద్దని ప్రభుత్వం చెబుతోందని, మరి ఇలాంటి సమయంలో స్థానిక ఎన్నికలు జరగాలా? వద్దా? అన్న మీడియా ప్రశ్నకు పవన్ షాకింగ్ సమాధానం ఇచ్చారు. "నిజంగా వైసీపీ ప్రభుత్వానికి కరోనా మహమ్మారే

మిగతా 2లో..



## కొవిడ్ టీకాపై భయం తొలగించాలి

(మొదటిపేజీ తరువాయి)

టీకాలను అభివృద్ధి చేశారు. ఇదంతా శాస్త్రవేత్తల ఘన తే. వారి వల్లే ఈ రోజు మనం రెం డు స్వదేశీ టీకాలను అందుబాటు లోకి తీసుకురా గలిగాం." అని మోదీ చెప్పుకొచ్చారు. వ్యాక్సిన్లు ఎప్పుడు తీసుకొస్తారని చాలా మంది తనను అడిగారని మోదీ అన్నారు. అయితే వేగంతో పాటు సమర్థతకే తాము ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. సుదీర్ఘకాలం కఠిన ప్రక్రియ తర్వాతే వ్యాక్సిన్లకు ఆమోదముద్ర వేశామని, టీకాల సమర్థతపై ఎలాంటి అపోహాలు అవసరం లేదని మోదీ తెలిపారు.

## వింత వ్యాధిపై సీఎం జగన్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశామని తెలిపారు. "మొన్నటి వరకు రాజకీయాల కోసం దేవుళ్లను లాగారు. జిల్లాలో ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాల్లో ఈ తరహా కేసులు వస్తున్నాయి. ఏదైనా కుట్ర జరిగి ఉండొచ్చని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తాం. ప్రజలెవరూ ఆందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని" మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు.

## మమతకు మరో షాక్ :కీలక మంత్రి గుడ్‌బై

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీలో చేరతారనే అంచనాలు భారీగా నెలకొన్నాయి. ముఖ్యంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మరోసారి బెంగాల్ పర్యటనకు ముందు రాజీవ్ రాజీనామా ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా ఇప్పటికే టీఎంసీ ఎంపీ సువేందు అధికారి బీజేపీలో చేరారు. ఆయన నేతృత్వంలో మరో ఏడుగురు తృణమూల్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి జంప్ అయిన సంగతి తెలిసిందే. అలాగే శాంతిపూర్‌కు చెందిన ఎమ్మెల్యే అరిందాం భట్టాచార్య కూడా బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

## స్థానిక ఎన్నికలపై జనసేన అధినేత సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బంది అయితే ఆలోచించ వచ్చని, కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు కరోనా పీక్స్‌లో ఉన్న సమయంలో బర్త్‌డే పార్టీలు చేసుకున్నారు. మద్యం షాపులు ప్రారంభించారు. దాంతో గుంపులు గుంపులుగా ప్రజలు క్యూలైన్‌లో నిలుచున్నారు. అప్పుడు కరోనా లేదా?" అని పవన్ ప్రశ్నించారు. ఇప్పుడు కరోనా కారణంగా ఎన్నికలు వాయిదా వేయాలని వాదించడం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉందని, ఎన్నికలకు తాము మద్దతు ఇస్తామని పవన్ స్పష్టం చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే ఏ హెూదాలో ఉన్నా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులంతా ఎస్ఈసీ ఆదేశాలు పాటించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించకూడదని తేల్చిచెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే ఏ హెూదాలో ఉన్నా చర్యలు తీసుకుంటామని నిమ్మగడ్డ హెచ్చరించారు. అయితే పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై చర్చించేందుకు ఎస్ఈసీ కార్యాలయానికి రావాలని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, గిరిజాశంకర్ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ లేఖ పంపారు. అయితే నిమ్మగడ్డ లేఖను అధికారులు తంగలోతొక్కారు. అధికారులు రాకపోవడంతో కార్యాలయం నుంచి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ వెళ్లిపోయారు. ఎస్ఈసీ ఈ రోజు బిజీబిజీగా నడిపారు. ముందుగా ఆయన గవర్నర్‌ను కలిశారు. రేపు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. అందులోభాగంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిలో భేటీ కావాలని అనుకున్నారు. అధికారులు సమావేశానికి రాకపోవడం చర్చనీయాంశమైంది.

## మే 29న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక!

(మొదటిపేజీ తరువాయి)

దీనికి సంబంధించిన ప్రతిపాదనలు చేసింది. ఇదే సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియా నేతృత్వంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఆమె ప్రారంభ ప్రసంగం చేస్తూ.. కేంద్ర ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు. బాలాకోట్ దాడులకు సంబంధించి బయటపడిన వాట్సాప్ సందేశాలపై కేంద్రం నిశ్శబ్దాన్ని ఆమె ప్రశ్నించారు. "జాతీయ భద్రతపై రాజీపడిన వైఖరికి సంబంధించి కలవరపరిచే నివేదికలు వెలుగుచూశాయి. సైనిక కార్యకలాపాల అధికారిక రహస్యాలు బయటకు పొక్కడం రాజద్రోహం కిందికి వస్తుందని ఇటీవల మాజీ రక్షణ మంత్రి ఏకే ఆంటోనీ చెప్పారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం నోరు మెదపడటం లేదు. జాతీయవాదం, దేశభక్తి గురించి ఇతరులపై వ్యాఖ్యలు చేసే వారి వైఖరి ఇప్పుడు బయటపడింది" అని సోనియా గాంధీ కేంద్రంపై మండిపడ్డారు. అలాగే సాగు చట్టాల విషయంలోనూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. సాగు చట్టాలను హడావుడిగా రూపొందించారనే విషయం దిల్లీ శివారుల్లో రైతులు చేసే నిరసనతో తేటతెల్లమవుతోందని సోనియా వ్యాఖ్యానించారు. ఈ చట్టాలపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందన్నారు. ఆహార భద్రతను ఈ చట్టాలు ధ్వంసం చేస్తాయన్నారు. 2019లో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవానికి బాధ్యత వహిస్తూ రాహుల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సోనియా గాంధీ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాయకత్వ లేమి, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యం దృష్ట్యా పార్టీలో అసమ్మతి వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎన్నికకు సీడబ్ల్యూసీ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## ఆరు రోజులో పది లక్షల మందికి కోవిడ్ టీకా

**న్యూఢిల్లీ జనవరి 22 (ప్రజాపాలన) :** దేశవ్యాప్తంగా గురువారం వరకు పది లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలకు కొవిడ్ టీకా వేసినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గురువారం ఒకే రోజు 2,33,530 మందికి వ్యాక్సిన్ వేసినట్లు కేంద్రం పేర్కొంది. దేశవ్యాప్తంగా ఆరవ రోజు టీకా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి మనోహర్ తెలిపారు. తాత్కాలిక నివేదిక ప్రకారం టీకా ప్రారంభం నుంచి గురువారం వరకు 10,40,014 మందికి వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. వ్యాక్సినేషన్ డ్రైవ్ రోజు నుంచి ఇమ్యునైజేషన్ (ఏఈఎఫ్ఐ) తర్వాత 187 ప్రతికూల సంఘటనలు నమోదైనట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల 20న ఇంట్రాక్రానియల్ హెమరేజ్ లక్షణాలు అభివృద్ధి చేసిన వ్యక్తిని రాజస్థాన్ ఉదయపూర్‌లోని గీతాంజలి మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చేర్పించినట్లు చెప్పింది. అయితే టీకాకు, హెమరేజ్‌కు సంబంధం లేదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. కొవిన్ యాప్‌లో సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నట్లు చెప్పింది

# ఇప్పటికే 4,07,029 ఈ - ఎపిక్ కార్డుల పంపిణీ

*- జిల్లా కలెక్టర్ చక్రధర బాబు*

**నెల్లూరు జనవరి 22, (ప్రజా పాలన) :** ఇప్పటికే 4,07,029 ఈ - ఏపీక్ కార్డులు నెల్లూరు జిల్లా వచ్చాయని వాటన్నిటిని ఇప్పటికే ఆయా ప్రాంతాల అధికారుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని ఎన్నికల సంఘం సీఈఓ కి నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర బాబు తెలియజేశారు . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి కె.విజయానంద్ శుక్రవారం అమరావతి నుంచి 13 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా, సమావేశం నిర్వహించారు. జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కలెక్టర్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కోవిడ్-19 ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నూతనంగా ఎన్నికల సంఘం జారీచేసిన ఈ-ఎపిక్ ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటర్స్ లిస్ట్ క్లెయిమ్స్ డ అబ్జక్షన్స్ పరిష్కారం, ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులపై కలెక్టర్లతో సమీక్షించారు.

నెల్లూరు నగరం లోని నూతన జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.ఈ.ఓ.సి నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ.., 4,07,029 ఈ-ఎపిక్ కార్డులు జిల్లాకు వచ్చాయని, వాటన్నింటినీ పంపిణీ చేశామని రాష్ట్ర ఎన్నికల సంఘం సి.ఈ.ఓ. కి తెలిపారు. ఇప్పటికే ఈవీఎం మిషన్లు నిల్వ ఉంచిన గోదాముల ఫిజికల్ వెరిఫికే షన్ కార్యక్రమం నిర్వహించామని, జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నామని, ఈ-ఎపిక్ ఓటర్ కార్డు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను కూడా ప్రజలకు వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి డి.ఆర్.ఓ నాగేశ్వర్రావు, జెడ్.పి. సి.ఈ.ఓ శ్రీమతి సుశీల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 1వ డివిజన్, అశోక్ నగర్ ప్రజా బాటలో పాల్గొన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు జనవరి 22, (ప్రజాపాలన) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్, అశోక్ నగర్ లో అధికారులతో కలసి నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో రామన నియోజకవర్గ శాసనసభ్యులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ నగర్, నవలాకులతోటలో స్మశానవాటికల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము అని ఆయా ప్రాంత ప్రజలకు తెలియజేశారు. 1వ డివిజన్, అశోక్ నగర్ చాలా వేగవంతంగా విస్తరిస్తున్న ప్రాంతం అని ,ఈ ప్రాంతంలో కొన్ని రోడ్లు,డ్రైన్లు వేశాము అని చెప్పారు. అయినప్పటికీ అవసరం మేరకు మరికొన్ని రోడ్లు,డ్రైన్లు కూడా వేయించేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు.

వాటిని కూడా త్వరలో వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చె య్యాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యు లు కార్యాలయ ఇన్చార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసులో ఒకరి అరెస్ట్

**విశాఖపట్నం జనవరి 22, (ప్రజాపాలన) :**డుంబ్రిగుడ బాలికల పాఠశాలలో బంగారం చోరీకి పాల్పడిన ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు.ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.బాలికల ఆశ్రమ పాఠశాల మెట్రిన్ శాంతి తన బ్యాగ్ లోని రెండు తులాల బ్రాస్ లెట్,మూడు తులాల నెక్లెస్,చోరీకి గురైందని ఈనెల 17న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీని పరిశీలించారు.దీని ఆధారంగానే ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఇంతియాజ్ ఆలీ అనే వ్యక్తి ఈ చోరీ చేసినట్లు గుర్తించారు.నిందితుడు పాఠశాలలో టైల్స్ వేసే పనికి వచ్చే వాడు.అదే రోజు మెట్రిన్ బ్యాగులు బంగారాన్ని పెట్టడాన్ని గమనించి మాయం చేశాడు.నిందితుడు ఉపయోగించిన బైక్,చోరీ సొత్తు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.మూడు రోజులుగా కేసును చేదించిన ఎస్ ఐ సిబ్బందిని పాడేరు డిఎస్పి రాజ్ కమల్ సీఐ పైడయ అభినందించారు.

## జై అనకాపల్లి సేన ఆధ్వర్యంలో మెగా క్రికెట్ పోటీలు

**విశాఖపట్నం జనవరి 22, (ప్రజాపాలన) :** పడమటమ్మ తల్లి పండగ సందర్భంగా ఈ నెల 23 న జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో మెగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జై అనకాపల్లి సేన నాయకులు ఉత్తాడ రామరాజు, షేక్ ఉమర్, బొడ్డేడా మధుకుమార్, దాడి బుజ్జి తదితరులు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో వాళు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుండి టీంలను ఆహ్వానిస్తున్నట్లు కోరారు. మొదటి బహుమతి గా 25000,రెండవ బహుమతి 15000 రూపాయలు గా ప్రకటించారు. నియమ నిబంధనలు అనుసరించి పోటీలను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలోకాండ్రేగుల రామ చంద్ర రావు, దాడి పరదేసి నాయుడు, కాకినాడ రాజేష్ ,జోడా దిలీప్ కుమార్, కాశి,భాస్కర్, ,అడపా నరేంద్ర,గంటా మదన్, రాజనాల శ్రీకాంత్, పెంటకోట కిషోర్, రొక్కం ప్రభు కుమార్, టి. మణి బిట్టు,జై అనకాపల్లి సేన కార్యకర్తలు,సీతారామ్ అభిమానులు పాల్గొన్నారు.

## వీడిన దుర్గగుడి వెండి ప్రతిమల కేసు మిస్టరీ



**విజయవాడ జనవరి 22, (ప్రజా పాలన) :** కొంతకాలం క్రితం బెజవాడ కనకదర్గమ్మ గుడిలో వెండి రథానికి చెందిన మూడు వెండి సింహాల ప్రతిమలు చోరీకి గురైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును పోలీసులు ఛేదించారు. దాదాపు నాలుగు నెలలక్రితం ఈ ఘటన జరగగా ఈ కేసు మిస్టరీ వీడింది. గత ఏడాది సెప్టెంబర్లో విగ్రహాలు మాయమయ్యాయి. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్తుడు జక్కంశెట్టి సాయిబాబా (52) పనేనని పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించిన పక్కా ఆధారాలు సేకరించారు. నిందితుడు కూడా నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. ఈ కేసును పోలీసులు గోప్యంగా విచారణ చేపట్టారు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందిని.. ఆలయంలో పనులు చేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులను ఇదే తరహా నేరాలు చేసే పాత నేరస్థులను అదుపులోకి తీసుకొని పక్కా ఆధారాలతో విచారణ చేపట్టారు. చివరకు కేసును ఛేదించారు. సాయిబాబా ఇప్పటికే ఇటువంటి నేరాలు పలు చేసినట్టు పోలీసులు తెలిపారు.ప్రత్యేక బృందంలోని ఓ ఎస్సై.. సాయిబాబా కార్యకలాపాలపై దృష్టిసారించటంతో కేసు చిక్కుముడి వీడింది. 2007 2008 మధ్యలో జక్కంశెట్టి సాయిబాబా ఆలయాల్లో దొంగతనాలు చేయటం ప్రారంభించాడు. ఇప్పటివరకు అతనిపై వంద కేసులు నమోదయ్యాయి. ప్రధానంగా పశ్చిమగోదావరి జిల్లాలోని దేవరపల్లి నరసాపురం పాలకోడేరు నిడదవోలు ప్రాంతాల్లోని దేవాలయాల్లో చోరీలు చేశాడు. వెండి సింహాల కేసు కొలిక్కిరావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్న నంద్యాల సబ్ కలెక్టర్



**నంద్యాల, జనవరి 22, (ప్రజాపాలన) :** విజయవాడ నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నంద్యాల సబ్ కలెక్టర్ కల్పనా కుమారి గురువారం విజయవాడ చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఎ) వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం రీసర్వే ప్రాజెక్టు, ప్యూరిపికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సులపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్ లు, సర్వే శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఎ) స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నిరాబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఉషారాణి, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థజైన్ తదితర ఉన్నతాధికారులు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల సబ్ కలెక్టర్ పాల్గొన్నారు.


## శివమొగ్గలో భారీ పేలుడు.. 15 మంది మృతి

**బెంగళూరు జనవరి 22 (ప్రజాపాలన) :** కర్ణాటకలోని శివమొగ్గలో గురువారం రాత్రి భారీ పేలుడు సంభవించింది. అబ్బలగిరె గ్రామ సమీపంలో ఈ పేలుడు సంభవించడంతో 15 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్వారీలో ఉపయోగించే పేలుడు పదార్థాలను తరలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో వాహనం పూర్తిగా దెబ్బతిన్నది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. కాగా శివమొగ్గ జిల్లాతో పాటు సమీపంలోని చిక్‌మంగళూరు జిల్లాలోనూ రాత్రి 10:30 గంటలకు భూప్రకంపనలు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. క్వారీ పేలుడు పదార్థాలు తరలిస్తున్న లారీలో పేలుడు సంభవించిన తర్వాతే భూప్రకంపనలు చోటు చేసుకుని ఉండొచ్చని స్థానికులు పేర్కొన్నారు. భారీ శబ్దాలు వచ్చాయని చెప్పారు. కిటికీలు కాసేపు కదిలాయని తెలిపారు. భూకంపం అనుకుని జనాలందరూ భయంతో బయటకు పరుగులు తీశారు. పలు భవనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. శివమొగ్గ, చిక్‌మంగళూరు జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు రాత్రంతా రోడ్లపైనే ఉండిపోయారు.

## వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

**విశాఖపట్నం జనవరి 22, (ప్రజాపాలన) :** వ్యవసాయ చట్టాలను వెంటనే మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని అని డిమాండ్ చేస్తూ కొవ్వొత్తుల తో నిరసన తెలియజేశారు ఫార్మాసిటీలో లో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ టి యు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఈనెల 26న రైతులు చేపట్టిన ఢిల్లీలో ట్రాక్టర్ ర్యాలీ రైతు ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మోడీ ప్రభుత్వం ఈ ర్యాలీకి అనుమతించకపోతే రైతన్న ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వానికి రైతులు కావాలో, కార్పొరేట్ సంస్థలు కావాలో తేల్చుకోవాలని అన్నారు. ఎముకలు కొరికే చలిలో చనిపోయిన రైతులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేదార్ బాబు, పెంటారావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థానికి సీతారామలక్ష్మణ విగ్రహాలు



**విజయనగరం, జనవరి 22 (ప్రజా పాలన) :** రామతీర్థంలో ప్రతిష్టించడానికి సీతారామలక్ష్మణ విగ్రహాలు సిద్ధమయ్యాయి. ప్రత్యేక ఎస్కార్ట్ వాహనంలో మూడు విగ్రహాలు రామతీర్థానికి తరలించారు. నెల్లిమర్ల మండలం రామతీర్థంలోని నీలాచలంపైనున్న శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో గల సీతారామలక్ష్మణుల విగ్రహాల్లో శ్రీరాముడి విగ్రహాన్ని గత నెల 28వ తేదీ అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయం విదితమే. అయితే ఆ విగ్రహాల స్థానంలో నూతన విగ్రహాలను పునఃప్రతిష్టించాలని ప్రభుత్వం సంకల్పించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి చెందిన ఎస్వీ శిల్ప కళాశాలలో విగ్రహాలు తయారు చేయించారు. దేవాదాయశాఖ విజ్ఞప్తి మేరకు విగ్రహాలను 10 రోజుల్లో టీటీడీ తయారు చేయించింది. రాముడు విగ్రహం రెండున్నర అడుగులు, సీతా, లక్ష్మణ విగ్రహాలు రెండు అడుగులు చెక్కారు. రామతీర్థంలో ధ్వంసమైన విగ్రహాల నమూనాతోనే విగ్రహాల తయారీ జరిగింది.

## రాష్ట్ర భట్రాజులు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలికి సత్కారం



**బాపట్ల, ప్రజాపాలన :** బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి జై గౌడ ఉద్యమం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర భట్రాజులు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవిని కోటంరాజు దంపతులు ను ఘనంగా సన్మానించి పూలే దంపతులకు చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి జై గౌడ ఉద్యమం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర భట్రాజులు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవిని కోటంరాజు దంపతులు ను ఘనంగా సన్మానించి ఈ రాష్ట్రంలో 672 మంది డైరెక్టర్లకు 56 మంది కార్పొరేషన్ చైర్మన్ లను సన్మానించి వారి ఆఫీసులో పూలే చిత్రపటాలు పెట్టేలా అందజేస్తున్నామని కొద్ది రోజుల క్రితం నుంచి ఆ ప్రక్రియ చేపట్టామని ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో ఏర్పాట్లకు మేము సిద్ధంగా ఉన్నామని అదేవిధంగా కార్పొరేషన్ లోన్లు ప్రతి నిరుపేదలకు అందేలా చూడాలని తెలియజేయడమైనది కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని ప్రతి ఒక్క నిరు పేద కుటుంబానికీ అందేలా చేస్తున్నారని మా వంతుగా కార్పొరేషన్ నిధులు కూడా పూర్తి స్థాయిలో అందేలా చూస్తామని నిరుపేదల అభివృద్ధికే మా పార్టీ నాయకులు అంతా పని చేస్తున్నారని బెజవాడ వచ్చి మమ్మల్ని సన్మానించిన మీ అందరికీ కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి, జై గౌడ్ ఉద్యమ నాయకులు సురేందర్ గౌడ్ యార్లగడ్డ రవి కుమార్ గౌడ్ దొంత బ్రహ్మయ్య ఇంకా బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థతో సంబంధం లేని వారిని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా నియమించటం అన్యాయం



**విజయవాడ, ప్రజాపాలన :** విద్యావ్యవస్థతో సంబంధం లేని వారిని అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు గా మరియు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా నియమించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏపీ మండల విద్యాశాఖ అధికారుల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. రాష్ట్ర అధ్యక్షుడు ఆదూరి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం నందు ఈ క్రింది అంశాలను తీర్మానించారు. ఇటీవల విజయనగరం జిల్లా నందు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా విద్యా వ్యవస్థ తో ఏ మాత్రం సంబంధం లేని డివిజనల్ ఇంజనీర్ ను నియమించడాన్ని తక్షణమే రద్దు పరచాలి. అడ్హాక్ పద్ధతిపై ఖాళీగా ఉన్న సుమారు 70 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులను సీనియర్ హెడ్మాస్టర్/ మండల విద్యాశాఖ అధికారులచే తక్షణమే నియమింప జేయాలి. మండల విద్యాశాఖ అధికారుల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. మండల విద్యాశాఖ అధికారులకు కలగా మిగిలిపోయిన సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ వెంటనే ఇప్పించాలి. నాడు నేడుకు అంతకు ముందు ప్రకటించిన విధంగా నెలకు నాలుగు వేల చొప్పున నాలుగు నెలలకు 16,000 వెంటనే విడుదల చేయాలి. ఎం ఆర్ సి గ్రాంటును పిడి ఎకౌంటు తో సంబంధం లేకుండా నేరుగా అకౌంట్ నందు జమ చేయాలి. ప్రతి మండల విద్యాశాఖ అధికారి కి వెహికల్ ప్రొవిజన్ తక్షణమే కల్పించాలి. ఉపాధ్యాయ బదిలీల వలె మండల విద్యాశాఖ అధికారుల బదిలీలను వెంటనే చేపట్టాలి. పై సమస్యలన్నింటినీ ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకొని పరిష్కారం చేయాలని లేకుంటే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాడు నేడు, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, వంటి పథకాలు సరైన సూపర్ విజన్ లేక కుంటు పడతాయని కావున తక్షణమే పై సమస్యలన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర సంఘం కోరింది. లేకుంటే కోర్టులో సైతం ఈ విషయాన్ని చాలెంజ్ చేయటానికి సంఘం సిద్ధంగా ఉందని తెలియజేశారు . ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి కిషోర్ బాబు, ట్రెజరర్ సబ్బితి నరసింహమూర్తి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిల్లి డేవిడ్, డైరీ కమిటీ అధ్యక్షులు దోమ నాగేశ్వరరావు, శ్రీనివాస్, శర్మ లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కవాహనదారులు పాటించాలి : రోడ్డు సేఫ్టీ ఎన్జీవో





**గుంటూరు. ప్రజాపాలన :** ముప్పయి రెండవ జాతీయ రహదారివారోత్సవాలు పురస్కరించుకుని రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణా జిల్లా విజయవాడలో ట్యాక్సీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు,టాటా మ్యాజిక్ డ్రైవర్లకు వారి వారి యూనియన్ స్టాండ్స్ వద్దకు వెళ్లి తమ యన్. జి. ఓ సభ్యుల ద్వారా రోడ్డు భద్రతా అవగాహన కలిపించాము అని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె దుర్గ పద్మజ తెలిపారు 32 వ జాతీయ రహదారి భద్రత లో ఒక నెలరోజుల పాటు ప్రజల్లో రోడ్డు భద్రత పైఅవగాహన కలిపించాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరినమీదట ఐదవరోజు మా వంతుగా ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సడక్ సురక్షా జీవన్ రక్షా అనే నినాదాలు చేశారు. అనంతరం రోడ్డు సిగ్నల్ చర్ట్స్ డ్రైవర్ల కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యన్.జి. ఓ సభ్యులు బాషా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ వాహనాలను ప్రారంభించిన కోన రఘుపతి



**బాపట్ల, ప్రజా పాలన :** ఇంటివద్దకే నిత్యావసర సరుకులు పంపిణి వాహనాలను ప్రారంభించిన" కోన రఘుపతి " ఈ పంపిణీ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ ఈ రోజు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మానసపుత్రిక అయినటువంటి వాలంటీర్ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులను ఇంటివద్దకే అందించే అద్భుత కార్యక్రమాన్ని ఆవిష్కరణకు శ్రీకారం చుడుతూ ఈ రోజు బాపట్ల టౌన్ కు 8 వాహనాలు, బాపట్ల రురల్ కు 10, కర్లపాలెం కు 11 మరియు పిట్టలవానిపాలెం కు 5 వాహనాలను ప్రారంభించటం జరిగింది.

### ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ

వాహనాలను ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభపతి కోన రఘుపతి చేతుల మీదగాలబ్దిదారులకు అందించారు. మునుపెవరూ కూడా కనీవినీ ఎరుగని రీతిగా కులం చూడం... మతం చూడం... రాజకీయపార్టీలను చూడమని ప్రతి కార్యక్రమంలోను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంటుంటారని,ఆ మాటలకు కట్టుబడి నేడు నెరవేరుస్తూన్నారు రాష్ట్రంలోని ఎంతో మంది నిరుద్యోగు లకు జీవనోపాధిని వాళ్ళ కాళ్ళ మీద నిలబడే ధైర్యాన్ని కల్పించారు. 45 సంవత్సరాలు నిండిన మహిళలకు 18 వేల రూపాయలు వాళ్ళ బ్యాంకు ఖాతాలో జమ చేయడం టాక్సీ మరియు ఆటో వాళ్లకు సంవత్సరానికి 10,000 రూపాయలు ఇవ్వటం, బడికి పంపించే లేని తల్లులకు అమ్మ ఒడి పథకం వర్తింపజేసి వారికి వేల రూపాయలు అందజేయడం స్కూల్ యూనిఫామ్ ఇవ్వటం స్కూల్ బ్యాగు పుస్తకాలు బూట్లు ఒకటేంటి వారికి కావలసిన ప్రతిదీ సమకూర్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, బాపట్ల తహసీల్దార్ శ్రీనివాస్ రావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాష్ రావు ,వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## చిలకలూరిపేటలో టీడీపీకి భారీ షాక్

### పార్టీకి రాజీనామా చేసిన రూరల్ మండలం టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి




**చిలకలూరిపేట. ప్రజాపాలన :** చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చిలకలూరిపేట రూరల్ మండలం జెడ్పీటీసీ అభ్యర్థి నాగబైరు విజయలక్ష్మి ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడికి రాజీనామా లేఖ రాశారు. తనతోపాటు తన కుటుంబం కూడా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నామని చెప్పారు. చిలకలూరిపేట రూరల్ మండలం నుంచి రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అడిగిన వెంటనే తనకు టికెట్టు ఇచ్చి తెలుగుదేశం పార్టీ గౌరవించిందని, అందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. అయితే తెలుగుదేశం పార్టీ ఇటీవలి కాలం నుంచి అనుసరిస్తున్న విధానాలు రాష్ట్ర అభివృద్ధి, జన క్షేమానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆక్షేపించారు. ఆ పార్టీ నాయకులు వారి రాజకీయ ఉనికి కోసం ప్రజల భవిష్యత్తును, రాష్ట్ర క్షేమాన్ని ఫణంగా పెడుతున్నారని విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు రేపి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్నారని, ఇది టీడీపీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోందని వెల్లడించారు. టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేయాలని కుట్రలు పన్నుతున్నారని, ఈ పరిణామాలు తనను కలిచివేస్తున్నాయని పేర్కొన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నానని లేఖలో తెలిపారు. జెడ్పీటీసీ ఎన్నికల నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. తనతో పాటు తన కుటుంబం కూడా టీడీపీకి రాజీనామా చేస్తోందని చెప్పారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు మనసును ఆ దేవుడు మార్చాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## దేవాలయాల పై జరుగుచున్న దాడులకు రాష్ట్ర ము ఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపి సమాధానం చెప్పాలి : మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



**నందిగామ, జనవరి 22 ప్రజా పాలన :** స్థానిక రైతుపేట డౌన్‌లో ధర్మ పరిరక్షణ కార్యక్రమములో భాగంగా దే వాలయల పై నిత్యం జరుగుచున్న దాడులను ఖండి స్తూ శ్రీ విజ్ఞాన మహాలింగ నందిశ్వర శివాలయంలో తెదేపా నాయకులతో కలిసి మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలలో పా ల్గొని నిరసన తెలియచేయడం జరిగినది. ఈ సంద ర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఏడాది పైగా వంద లాది విగ్రహాల ధ్వంసం అయ్యాయన్నారు. తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది లో ప్రఖ్యాత శ్రీ లక్ష్మీ నరసింహ స్వా మి వారి దేవాలయానికి చెందిన రధాన్ని అర్ధరాత్రి దుండగులు కాల్చివేశారన్నారు కృష్ణా జిల్లా విజయవాడ కనకదుర్గమ్మ వెండి ఉస్వ రధానికి ఉన్న మూడు సింహాలు మాయం ఒక సింహం విగ్రహం మాత్రమే మిగిలింది దీని పై చర్యలు లేవన్నారురాష్ట్రమంతటా దే వాదాయ భూములను ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఏమిటనిప్రశ్నిం చారుకృష్ణా జిల్లా కొత్తూరు తాడేపల్లి లోని గోశాలలో 100 ఆవులు రాత్రికిరాత్రే మృతి చెందాయి రాష్ట్రవ్యా ప్తంగా సంచలనం కలిగించిన ఘటన. విష ప్రయోగం వల్లే మృతి చెందినట్టు పోస్టుమార్టం రిపోర్టులో వెల్ల డి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని దేవాలయాలపై జరుగుతున్న దాడులను , ఘటనల పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరి పించి బాధ్యులపై న్యాయ పరమైన కఠిన చర్యలు తీ సుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.






## టీఎన్ఎస్ఎఫ్ నేతల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

### నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్–ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట. ప్రజాపాలన :** పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబరు 77 ను రద్దు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగింది. అయితే గురువారం అర్ధరాత్రి నుండి టీఎన్ఎస్ఎఫ్ కు చెందిన పలువురు నేతలను పోలీసులు ముందస్తు చర్యలలో భాగంగా అక్రమంగా నిర్బంధించడం జరిగింది. కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు మాత్రమే జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్య వసతి పథకాలు వర్తిస్తాయని, మిగిలిన వారికి ఈ రెండు పథకాలు వర్తించవని జీవో నెంబర్ 77 ఇటీవల ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. సదరు జీవో అమలు జరిగితే వేల మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, కన్వీనర్ కోటాలో సీట్లు పొందలేని పేద విద్యార్థులు అందరూ విద్యా దీవెనకు, విద్యా వసతి పథకాలు కోల్పోతారని, తక్షణమే జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేద్దామన్న విద్యార్థులను అరెస్ట్ చేయడాన్ని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్–ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ అయిన విద్యార్థులను టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి,కొల్లి బ్రహ్మయ్య, చల్ల సుబ్బారావు పరామర్శించడం జరిగింది. అరెస్టయిన వారిలో పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యాసలా శ్రీను, పృథ్వి ఉన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 23 జనవరి 2021

# ఆశల పల్లకీలో పార్లమెంట్ బడ్జెట్

భారత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 29న ప్రారంభం కానున్నాయి. ఈ సారి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ వైపు అందరి చూపు మళ్లింది. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ఆమె కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. గత సంవత్సరం కూడా ఇదే ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అప్పుడు కూడా? బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడానికి కొన్ని రోజుల ముందు ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుంచి, ప్రముఖ ఆర్థిక మేధావుల నుంచి సలహాలు, సూచనలు వెళ్లాయి. తీరా బడ్జెట్ ఆమోదం పొందిన తరువాత అది అనుకున్న స్థాయిలో యావన్మంది దేశ ప్రజల మన్ననలు పొందలేదు. సహజంగా నేడు కార్పొరేట్ కంపెనీలు ఆధిపత్యం చలాయిస్తున్న నేపథ్యంలో మన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగానే వెలువడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరిలో బడ్జెట్ ఆమోదం పొందిన నెల రోజులకే కరోనా సంక్షోభం ముంచుకురావడం తద్వారా దేశ వ్యాప్తంగా అన్ని వ్యవస్థలు స్తంభించిపోవడం, పేదలు, అతి నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలు వంటి అనేక కోట్లాది మంది ఆర్థిక సమస్యలతో ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇప్పుడిప్పుడే కొంత మేర తేరుకుంటున్నప్పటికీ? కోలుకోవడానికి మరికొంత సమయం పట్టే అవకాశం వుంది. పుండు మీద కారం లాగా కరోనా ద్వారా ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి తోడుగా దేశ వ్యాప్తంగా ఇంచుమించు అన్ని రాష్ట్రాలలో వరదలు రావడంతో అతివృష్టి వల్ల దేశ ప్రజానీకంలో మెజారిటీ ప్రజలైన రైతుల పంటలు దెబ్బతిన్నాయి. పాకిస్తాన్‌తో పాటు నేపాల్, చైనా వంటి సరిహద్దు దేశాల నుంచి కూడా ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో సమస్యలు వెంటాడుతూనే వున్నాయి. ఇటువంటి క్లిష్ట సమయంలో ప్రపంచంలో రెండవ అతి పెద్ద దేశంగా వున్న భారత సామాజిక వ్యవస్థను గాడిన పెట్టడానికి నిర్మలమ్మ ఏ తాయిలాలు తీసుకొస్తున్నారో? సామాన్యులకు ఎటువంటి ఊరట లభిస్తుందోనని అందరూ ఎదురు చూస్తున్నారు. మరికొందరు ఆశతో? ఇంకొందరు ఆత్మ విశ్వాసంతో ప్రవేశపెట్టబోయే కొత్త బడ్జెట్‌లో ఇలా ? ఇలా వుండాలని ఈ సారి కూడా అప్పుడే సలహాలు, సూచనలతో పాటు విజ్ఞప్తులు పంపిస్తున్నారు. 2018– 2019 ప్రారంభంలో ప్రపంచ దేశాలన్నీ ఆర్థికమాంద్యం ద్వారా వచ్చిన సమస్యలతో సతమత మయ్యా యి. భూతల స్వర్గంలా రాణించిన అమెరికా కూడా మొదటిసారి ఉక్కిరిబిక్కిరయ్యింది. ఆర్థిక క్రమశిక్షణకు మరో పేరుగా రాణిస్తూ? ఈ రెండు దశాబ్దాల కాలంలో దూసుకువెళ్లిన చైనా సైతం ఒడిదుడుకులకు లోనయ్యింది. అటువంటి సమయంలో కూడా భారత్ వృద్ధి రేటు 8 శాతాన్ని సాధించి ఔరా..! అనిపించుకుంది. రెండు సంవత్సరాల కిందట ప్రపంచ ధనిక దేశాలలో మన దేశానికి ఆరవ స్థానం వచ్చిందని పాలకులు చాలా సంబరపడిపోయారు. అయితే?. కేవలం ఒక శాతం కుబేరుల చేతుల్లో 70 శాతం సంపద కేంద్రీకృతమైన విషయం మరిచిపోకూడదు. కరోనా కష్టకాలంలో మన దేశం దాదాపు యాభై పేద దేశాలకు కొంత మేర ఆర్థికంగా చేయూతనిచ్చింది. ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాలకు సైతం మన భారత్ మేథోపరంగా ఇతరత్రా వనరుల పరంగా దిక్సూచిగా వ్యవహరిస్తున్నది. ఇలా మన దేశంలో పుష్కలమైన సహజ వనరులు, మానవ వనరులు అధికంగా ఉన్నాయి. అయితే 130 కోట్ల జనాభాలో ఎదుగూ బొదుగూ లేని 40 కోట్ల పేదల పరిస్థితిని గురించి ఆలోచించవలసి వుంది. నూతన వ్యవసాయ చట్టాల ద్వారా 'వన్ నేషన్ వన్ మార్కెట్' పద్ధతి ద్వారా పేద రైతులకు గిట్టుబాటు ధర లభించనున్నదని చిన్న తరహా, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సౌలభ్యం రానున్నదని చెబుతున్నప్పటికీ ఇందులో ఆచరణలోకి వచ్చేసరికి సవాలక్ష అడ్డంకులు ఎదురు కానున్నాయి. రైతులకు సంబంధించిన కొన్ని పంటలకు కనీస గిట్టుబాటు ధరను నిర్ణయిస్తూ? దానికి చట్ట రూపం తీసుకురావాలనేది అన్ని వర్గాల రైతుల ఆకాంక్ష. ఇలాగే బహుళజాతి కంపెనీలు, కార్పొరేట్ కంపెనీలు ఆధిపత్యం వహించే చోట చిన్న చితక పరిశ్రమలు, దేశీయ పరిశ్రమలు వటవృక్షం కింద వేరే మొక్కలు ఎదగవనే విషయం అడుగడుగునా నిరూపితమవుతున్నది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ మన పాలకులు ఎన్నికల ముందర తీసుకొచ్చే బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తూ వచ్చారు. సంక్షేమ పథకాలు వుండవలసిందే. అదే సందర్భం లో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించకూడదు. చేపలు ఇవ్వడం కన్నా వాటిని పెంపొందించడం నేర్పించాలనేది ఓ సామెత. కరోనా కష్టకాలం నుంచి ప్రజలను కొంత మేర ఆదుకోడానికి ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వం లక్షలాది కోట్లు సంక్షేమ పథకాలకు, రాయితీలకు కేటాయించింది. అయితే? అవి అసలైన అర్హులకు, లబ్దిదారులకు కనీసం 30 శాతం కూడా వెళ్లలేదు. పాలకులలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం వల్ల యథారాజా తథాప్రజా అనే విధంగా ప్రజలు కూడా తీసుకుంటున్న రుణాలను, పొందుతున్న రాయితీలను తాత్కాలిక ప్రయోజనాలకు, విలాసాలకు ఖర్చు పెడుతున్నారు. పాలకులలో లోపించిన పారదర్శకతలో భాగంగానే విజయమాల్యా, లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ లాంటి వాళ్లు బ్యాంకులకు వేలాది కోట్లు శఠగోపం పెట్టారు. భారత నేతలు, కుబేరులకు సంబంధించిన నల్లధనం స్విస్ బ్యాంకుతో పాటు ఇతర దేశాల్లో రూ. 300 లక్షల కోట్లు దాగి వుందని ఎప్పటి నుంచో ప్రచారంలో వుంది. తాజా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంలో భాగంగా నిర్మలా సీతారామన్ తోటి మంత్రి వర్గ సభ్యులకు భారత ప్రధానికి విదేశాల నుంచి రప్పించవలసిన భారత నల్లధనం గురించి సరైన సలహా ఇవ్వాలని అందుకు పటిష్ఠంగా కఠినమైన చట్టాన్ని రూపొందించడానికి సూచనలు చేయాలని మెజారిటీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాగే పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి వంటి తీపిమాటలతో వేలాది ఎకరాలు ప్రభుత్వాల నుంచి నామమాత్రపు ధరకు పొందిన బడా పారిశ్రామికవేత్తలు ఆ భూములను మరో కోణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, ఇతరత్రా వాటికి వినియోగిస్తున్నందున అటువంటి వారి భరతం పట్టడానికి కూడా ఈ బడ్జెట్‌లో ప్రస్తావించవలసిన అవసరం వుంది. ట్రస్టులు, ఎన్‌జిఒలు, ఇతర ధార్మిక సంస్థలు, ఆధ్యాత్మిక సేవలు, సామాజిక సేవల పేరుతో ప్రభుత్వానికి తగిన విధంగా ట్యాక్స్ చెల్లించకుండా ఎగురగొడుతున్న వ్యవస్థల మీద కూడా కన్నెర్ర చేయవలసి వుంది. బహుళజాతి కంపెనీలను, కార్పొరేట్ కంపెనీలను పక్కనబెట్టి చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు పెద్ద పీట వేసి బ్యాంకుల ద్వారా లింకేజీ లేకుండా నేరుగా ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చి వారి ఉత్పత్తులను విక్రయించడానికి వారితో ప్రభుత్వం భాగస్వామ్యం ఏర్పరచుకోవాలి. ఇలాగే రైతు ఉత్పత్తులను రైతులే అమ్ముకునే విధంగా వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఆ స్థాయిలో ఓ ప్రణాళిక తీసుకురావాలి. బడ్జెట్‌లో సామాన్యులను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూనే శాశ్వత అభివృద్ధికి కూడా దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకెళ్లాలి. ఇందుకు అన్ని రంగాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. అప్పుడే అవినీతికి, నిర్లక్ష్యానికి చరమగీతం పాడినట్లవుతుంది. ధనకామందులు, బలవంతులు దూరం కావడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇదే సందర్భంలో ప్రపంచ దేశాలన్నీ సహకార రంగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో భారత్‌లో కూడా సహకార వ్యవస్థకు పెద్ద పీట వేయవలసి వుంది. కార్పొరేట్ వ్యవస్థ వద్దు కో ఆపరేటివ్ వ్యవస్థ ముద్దు అనే నినాదం దేశ వ్యాప్తంగా ఊపందుకోవలసి వుంది

# నేతాజీ స్ఫూర్తితో..

బ్రిటీష్ వారికి వ్యతిరేఖంగా ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని మహాత్మా గాంధీ ఆకస్మాత్తుగా ఆపివేయడంతో భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ వంటి నాటి యువ దేశభక్తులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు.శాంతియుతంగా పోరాడితే మనదేశానికి స్వాతంత్రం రాదని నేతాజీ వంటివారు భావించారు.అందుకే వారు విప్లవమార్గాన్ని ఎంచుకున్నారు.

ఆంగ్లేయులపైకి దూసుకొచ్చిన బాణం నేతాజీ సుభాష్ చంద్రబోస్. .ఫిబ్రవరి 4, 1944వ సంవత్సరం ఆంగ్లేయుల ఏకాధిపత్య పిడికిలి నుంచి భారత్‌ను రక్షించేందుకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ బయలుదేరిన రోజు. ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిన పోరాడి స్వతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్.

స్వాతంత్రం కోసం చేసిన పోరాట చివరిఘట్టంలో రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో అప్పటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాతీయ శక్తుల సహాయంతో అన్యదేశ మట్టిలో కాలూని భారత్ స్వాతంత్ర్య పోరాటంలో నిమగ్నమైన ఏకైక వీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నేతాజీ జరిపిన పోరాటం ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించింది. అహింస మార్గంలో మాత్రమే స్వాతంత్ర్యం లభించదని ఆయుధాలను చేతపట్టే స్వాతంత్ర్యాన్ని సాధించగలమనే నినాదాన్ని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లేవనెత్తారు. భారత్ ఆయుధాలతో సైనిక మార్గంలో పోరాడటం తెలుసని ప్రపంచానికి ఎత్తి చూపిన ఘనత నేతాజీకే చెందుతుంది. నేతాజీ ధనిక కుటుంబంలో పుట్టినా,దేశకోసం ఆయన పోరాడిన విధానం మరువలేనిది. అహింసా మార్గంలో మాత్రమే కాకుండా వీర మార్గంలో కూడా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన నేతాజీ తన 23వ ఏటనే భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యుడిగా చేరారు.1897వ సంవత్సరం జనవరి 23వ తేదీ ఒరిస్సా, కటక్ లో నేతాజీ జన్మించారు. తండ్రి జానకీ నాథ్. తల్లి ప్రభావతీ బోస్, చిన్న నాటి నుంచే విద్యారంగంలో రాణించిన నేతాజీ శ్రీ రామకష్ణ, స్వామి వివేకానంద మార్గంలో పయనించారు. "మానవసేవే మాధవసేవ" అనే నినాదాన్ని నమ్మారు.బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా, కాంగ్రెస్‌ను సంప్రదించకుండా భారతదేశం తరఫున యుద్ధాన్ని ప్రకటించింది. కనుక బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో ఈ నిర్ణయం పట్ల బోసు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు ప్రారంభించాడు. వెంటనే బ్రిటిషు ప్రభుత్వం అతనిని జైలులో పెట్టింది. 7 రోజుల నిరాహార దీక్ష తరువాత విడుదల చేసింది. కాని అతని ఇంటిని పర్యవేక్షణలో ఉంచింది. ఇక అప్పట్లో తనను దేశం వదలి వెళ్ళనివ్వరని గ్రహించిన బోస్ 1941 జనవరి 19న, ఒక పఠాన్ లాగా వేషం వేసుకొని తన మేనల్లుడు శిశిర్ కుమార్ బోస్ తోడుగా ఇంటినుండి తప్పించుకొన్నాడు. ముందుగా పెషావర్ చేరుకొన్నాడు. అక్కడ అతనికి అక్బర్ షా, మొహమ్మద్ షా, భగత్ రామ్ తల్వార్‌లతో పరిచయమైంది. 1941 జనవరి 26న, గడ్డం పెంచుకొని, ఒక మూగ, చెవిటి వాడిలాగా నటిస్తూ, ఆఫ్ఘనిస్తాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతం ద్వారా, మియాఅక్బర్ షా, అగాఖాన్‌ల సహకారంతో ఆఫ్ఘనిస్తాన్ లోంచి కాబూల్ ద్వారా ప్రయాణించి సోవియట్ యూనియన్ సరిహద్దు చేరుకున్నాడు. రష్యాకు బ్రిటన్‌తో ఉన్న వైరం వల్ల తనకు ఆదరణ లభిస్తుందనుకొన్న బోస్‌కు నిరాశ ఎదురైంది. రష్యాలో ప్రవేశించగానే ఎన్ కె వి డి అతనిని మాస్కోకు పంపింది.బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీని పటిష్ట పరిచారు.మొదట 1942 లో కెప్టెన్ మోహన్ సింగ్ మరో జాతీయవాది రాస్ బీహారీ బోస్ సహకారంతో ఈ సంస్థని స్థాపించారు.తర్వాత నేతాజీ దీనికి నాయకత్వం వహించారు.రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ,జపాన్ వంటి దేశాలు ఓడిపోవడంతో బోస్ అంచనాలు తప్పాయి.బోస్ మరణంపై ఇప్పటికీ స్పష్టత రాలేదు.జైహింద్ అనే నినాదంతో భారతీయులలో దేశభక్తిని నింపడానికి ఆయన కృషి చేసారు.ఆయన జయంతిని పరాక్రమ దివస్ గా జరపాలని కేంద్రం నిర్ణయించింది.నేతాజీ తన సైన్యంలో హిందువులతో పాటు ముస్లింలకి ,మహిళలకి కూడా సముచిత స్థానం కల్పించారు.కెప్టెన్ లక్ష్మీ సెహెగల్ వంటి వారు భారత జాతీయ సైన్యంలో పనిచేసారు.ఆయన స్ఫూర్తిని నేటి నాయకులు కొన సాగించాలి.

జనవరి 23 నేతాజీ జయంతి సందర్భంగా...

యమ్. రామ్ ప్రదీప్
తిరువూరు
9492712836

# 'అయోధ్య'లో అందరి భాగస్వామ్యం



అయోధ్యలో రామ మందిర నిర్మాణ మహాయజ్ఞంలో మనమంతా భాగస్వాముల మయ్యే భాగ్యం మన చెంతకే వచ్చింది. అలనాడు రామసేతు నిర్మాణంలో ఉడత తన శక్తికి మించి సేవ చేసిన తరహాలో నేడు ప్రతి భారతీయుడు, ప్రతీ హిందువూ ఉడతా భక్తిగా రాముల వారికి తన వంతు సేవ చేసుకునే గొప్ప అవకాశం లభిస్తోం ది. రామ జన్మభూమిలో భవ్యమైన మందిర నిర్మాణానికి దాదాపు 1,100 కోట్లు కావాలి. ఒకరిద్దరు దాతల సహకారంతో ఈ పని పూర్తి చేయవచ్చు. అలాకాక మందిర నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో 'శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్' ఏర్పాటైంది. దేశంలోని దాదాపు 5 లక్షలకు పైగా గ్రామాల్లో 11 కోట్ల కుటుంబాలను ప్రత్య క్షంగా కలవడం లక్ష్యంగా పెట్టుకొని కార్యకర్తలు పని చేస్తున్నారు. రామమందిరం నిధి అభియాన్ పేరిట కమిటీలు ఏర్పరచుకొని, ప్రతి హిందూ కుటుంబం నుంచి విరాళాలు సేకరించే గురుతర కార్యాన్ని తలకెత్తుకున్నారు రామ భక్తులు. ఇందులో భాగంగా పది, వంద, వేయి రూపాయల కూపన్లు ముద్రించారు. అంతకు మించి పెద్ద మొత్తంలో ఇచ్చే వారి పాన్ నెంబర్ తీసుకుని రసీదు ఇచ్చి చెక్కులు డీడీలు తీసుకుంటున్నారు. నగదు 20 వేలకు మించి ఇచ్చేందుకు అనుమతి లేదు. సేకరించిన మొత్తాన్ని అదేరోజు సాయం త్రం ట్రస్ట్ ఖాతాలో జమ చేస్తారు. విరా ళాలు అధిక మొత్తంలో ఇచ్చేవారికి 80+ కింద పన్ను రాయితీ ఉంటుంది. రామ మందిర నిర్మాణానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఐదు లక్షల రూపాయలు విరాళం గా ఇవ్వడం భారత లౌకికత్వానికి నిలు వెత్తు నిదర్శనం. కొంతమంది ఈ చర్యను తప్పుపట్టడం వారి అవివేకానికి, అలౌకిక వాదానికి, సంకుచితత్వానికీ నిదర్శనం. గతంలో ఇదే రాష్ట్రపతి భవన్‌లో ఇఫ్తారు విందులు ఏర్పాటైతే ఎవ్వరూ నోరెత్తింది లేదు.

ప్రతి భారతీయుడి గుండె చప్పుడైన రామ మందిర నిర్మాణంలో అడ్డా కూలీ నుంచి అంబానీ బ్రదర్స్ దాకా అందరూ ఒక్కటే. అందరి భాగస్వామ్యంతో, వారు ఇచ్చే ప్రతి పైసా మందిర నిర్మాణానికి వినియోగమవ్వాలన్నది లక్ష్యం. మందిరం రెండు ఎకరాల విస్తీర్ణంలో, మూడు అంతస్తుల్లో నిర్మాణం అవుతోంది. ఆలయం పొడవు 360, వెడల్పు 230, ఎత్తు 194 అడుగులు. మొత్తం 366 స్తంభాలు, ప్రతీ స్తంభం పైనా 16 విగ్రహాలు. పురాణాలు నిర్దేశించిన ప్రకారం దేవీ దేవతల విగ్ర హాలు రూపొందుతాయి. 5 ద్వారాల గుం డా రామాలయానికి ప్రవేశం ఉంటుంది. ఆలయానికి ఎదురుగా ఎత్తైన భారీ విజయస్థూపం ఏర్పాటు చేస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్పశాస్త్ర నిపుణులు సోంపుర కుటుంబీకుల ఆధ్వర్యంలో మందిరం రూపుదిద్దుకుంటోం ది. చంద్రకాంత్ సోంపుర ఆధ్వర్యంలో, నిఖిల్ సోంపుర, ఆశిష్ సోంపురలు సహాయకులుగా శిల్ప నిర్మాణం సాగుతోంది.. సోమనాథ్ మందిరం రూపకర్తలు సోంపురం కుటుంబీకులే. చంద్రకాంత్ సోంపుర తాతగారైన ప్రభాశంకర్ సోంపుర సోమనాథ్ మందిరాన్ని రూపుదిద్దారు. శిల్ప శాస్త్రంలో ఈ కుటుంబానికి 15 తరాల అనుభవం. అహ్మదాబాద్‌కు చెందిన ఈ కుటుంబీకులు ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 131 మందిరాలను డిజైన్ చేశారు. లండన్ స్వామి నారాయణ ఆలయంతో పాటు అమెరికాలోని చాలా దేవాలయాలు వారి చేతుల మీదుగా రూపుదిద్దుకున్నాయి. మందిర నిర్మాణాన్ని ఎల్ అండ్ టి చేపట్టింది. 36 నెలల్లోనే పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునేలా, దాదాపు వెయ్యి సంవత్సరాలకు పైగా మన్నేలా నిర్మాణం సాగుతోంది. రిక్టర్ స్కేల్‌పై పది తీవ్రతతో భూకంపం వచ్చినా మందిరం చెక్కుచెదరదు. 200 అడుగుల లోతులో మట్టి నమూనాలు సేకరించి, తదనుగుణం గా నిర్మాణ పనులు సాగుతున్నాయి కనుక చిన్న శిల్పం కూడా కదలదు. నిర్మాణంలో ఎటు వంటి ఉక్కు, సిమెంట్, లోహం ఉపయోగిం చడం లేదు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో లభించే ప్రత్యేకరాయితో నిర్మాణం సాగుతోంది. ఈ మహత్తర యజ్ఞంలో మనమూ భాగస్వాములమ వుదాం. మన ఇంటికి వచ్చే రామ భక్తులను ఆదరిద్దాం.

# రైతాంగ ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం

దేశ వ్యవసాయ రంగాన్ని, రైతు ఉనికిని దెబ్బ తీసే వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని, గిట్టుబాటు ధరల గ్యారెంటీ కోసం చట్టం చేయాలని రెండు నెలలుగా సాగుతున్న రైతాంగ ఉద్యమానికి రైతు ఉద్యమ సంఘీభావ సదస్సు సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. ఉద్యమం సందర్భంగా అశువులుబాసిన 126 మంది రైతులకు సదస్సు సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల చట్టాల రద్దుకై విజయవాడ ఎం.బి విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన "రైతు ఉద్యమ సంఘీభావ సదస్సు" తీర్మానం చేసింది. సదస్సులో తీర్మానాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు ప్రవేశ పెట్టారు. సదస్సు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. సదస్సుకు హాజరు కాలేకపోయిన ఆర్ఎస్‌పి, బిఎస్‌పి లు తమ మద్దతును తెలిపాయి.

**తీర్మానం వివరాలు...**

బిజెపి తప్పుడు ప్రచారానికి చెంపపెట్టుగా దేశవ్యాపితంగా వివిధ తరగతుల ప్రజానీకం నుండి వివిధ రూపాలలో ఈ ఉద్యమానికి సంఘీభావం విస్తారంగా వ్యక్తమవుతోంది. రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాలు, సంస్థలు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నాయి. మహిళా, యువజన, విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి. దళిత, ఆదివాసి, వృత్తి తరగతులు ఉద్యమాన్ని బలపరుస్తున్నాయి. మేధావులు, ఆర్థికవేత్తలు ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని పెద్ద సంఖ్యలో ప్రభుత్వాన్ని కోరాయి. మాజీ సైనికులు స్పందించి ఉద్యమానికి అండగా నిలబడ్డారు. బిజెపి మిత్ర పక్షాలు సైతం వ్యతిరేకించాయి. ప్రపంచం నలుమూలల నుండి సంఘీభావం వ్యక్తమవుతోంది. ఇంతటి స్థాయిలో ఉద్యమానికి మద్దతు లభిస్తున్నా, ప్రజాభిప్రాయాన్ని లెక్క చేయకుండా మోడీ మొండిగా వ్యవహరించడాన్ని ఈ సదస్సు ఖండించింది. ఇప్పటికైనా ఈ నల్ల చట్టాలను ఉపసంహరించుకొని రైతులకు మేలు చేసే 'గిట్టుబాటుధరలచట్టం' చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకురావాలని సదస్సు డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ప్రతిఘటనోద్యమం ఇంకా తీవ్రతరమవుతుందని హెచ్చరించింది.

రైతులను ఢిల్లీలో అడుగు పెట్టనీయకుండా నిరోధించడానికి నీటి ఫిరంగులు, బాష్పవాయువు, లాఠీచార్జీలతో సహా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. అయినా రైతులు మొక్కవోని పట్టుదలతో ముందుకే సాగడంతో ఢిల్లీ పొలిమేరల్లో వారిని అనుమతించక తప్పలేదు. లక్షలాది మంది అక్కడే శాంతియుతంగా అసాధారణ రీతిలో ఎముకలు కొరికే చలి, భారీ వర్షాలను లెక్క చేయకుండా ఆందోళనను కొనసాగిస్తున్నారు. ఆధునిక ప్రపంచ చరిత్ర లోనే ఇదొక అపూర్వ ఘట్టం. ఈ చట్టాల వల్ల రైతులు హక్కుగా పొందుతున్న కనీస మద్దతు ధరల విధానం (యం.ఎస్.పి) రద్దవుతుంది. పంటల ధరలు తగ్గితే ప్రభుత్వం మార్కెట్టులో కొనుగోలు చేయదు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలు కాంట్రాక్టు వ్యవసాయం చేపట్టి రైతుల పైన, వారి భూముల పైన ఆధిపత్యం వహిస్తాయి. రైతుల నుండి కారుచౌకగా వ్యవసాయోత్పత్తులను కొని వినియోగదారులపై భారం మోపి అధిక లాభాలు కొల్లగొడతారు. అప్పులపాలై దివాళా ఎత్తి రైతుల ఆత్మహత్యలు ఇంకా పెరుగుతాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ బలహీన పడుతుంది. నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ప్రజలకు తినడానికి తిండి కూడా కరువవుతుంది. కార్మికులు, ఉద్యోగులపై ధరల భారం పడుతుంది. ఇది ఆకలిచావులకు కూడా దారితీస్తుంది. ఈ చట్టాల పర్యవసానంగా రైతులు భూములు కోల్పోతారు. కౌలురైతులకు చేసుకోవడానికి భూములు దొరకవు. విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయి. యాంత్రీకరణతో గ్రామీణ నిరుద్యోగం వలసలు పెరుగుతున్నాయి. పట్టణాల్లో ఉపాధి ఒత్తిడి పెరిగి శ్రామికులు దారుణ దోపిడీకి గురవుతారు. వేతనాలు పడిపోతాయి. కార్మిక హక్కులు హరించబడతాయి. వ్యవసాయ చట్టాల మాదిరే, లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులు రద్దు చేయబడ్డాయి. రిటైల్ వ్యాపారం దెబ్బ తినడం ఇప్పటికే ప్రారంభం అయ్యింది. చిన్న వ్యాపార సంస్థలు, పరిశ్రమలు మూత పడుతున్నాయి. విద్యా, వైద్యంలో కార్పొరేట్ ఆధిపత్యంతో ఫీజులు పెరుగుతాయి. వ్యవసాయ చట్టాలు కొనసాగడమంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొద్దిమంది కొల్లగొట్టడమే. వ్యవసాయం, విద్య, విద్యుత్‌లపై చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలది. కానీ ఈ కొత్త చట్టాలతో కేంద్రం రాష్ట్రాల హక్కుల్ని హరించింది.

కేంద్ర బిజెపి రాజ్యసభలో ప్రజాస్వామ్యం గొంతు నులిమి ఈ చట్టాలను ఆమోదింపచేసుకుంది. పార్లమెంటు సభ్యులకు చర్చించడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. కరోనా కష్టకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని పట్టించుకోకుండా దొడ్డిదారిన ఈ చట్టాలకు ఆర్డినెన్సులను తెచ్చింది. రైతులు, రైతు సంఘాలతో చర్చించలేదు. తీవ్రంగా సాగుతున్న ఉద్యమాన్ని అణచాలన్న ఎత్తు పారకపోవడంతో చర్చలు మొదలెట్టింది. ప్రజాగ్రహాన్ని పక్కదారి పట్టించడానికి కోర్టుల్ని ఉపయోగించుకోవాలని చూస్తున్నది. చట్టాలను బలపరిచేవారితో కమిటీ వేయడమంటే అసలు సమస్యను నీరుగార్చడమే. ఈ చారిత్రాత్మక ఉద్యమానికి రాష్ట్రంలో యావత్ ప్రజానీకం–కులం, మతం, ప్రాంతం, పార్టీలతో నిమిత్తం లేకుండా–అండగా నిలవాలని ఈ సదస్సు విజ్ఞప్తి చేసింది. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి (సంయుక్త కిసాన్ మోర్చా) ఇచ్చే పిలుపులన్నింటినీ జయప్రదం చేయాల్సిందిగా కోరింది. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ – ప్రత్యేకించి వైఎస్సార్‌సిపి, తెలుగుదేశం – ప్రత్యక్షంగా ఈ ఉద్యమానికి మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేసింది. రైతు సంఘాలు పిలుపునిచ్చినట్లుగా 23వ తేదీ రాజ్‌భవన్ వద్ద ధర్నా, 26 రైతు కవాతులను అన్ని జిల్లా కేంద్రాల్లో జయప్రదం చేయాలని కోరింది.

## ట్రాఫిక్ నిబంధనలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### మోటారు వాహన తనిఖీ అధికారి ఆయుష ఉస్మాని





**నందిగామ, జనవరి 22 (ప్రజాపాలన) :** డ్రైవింగ్ చేసేటప్పు డు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కలిగి ఉండాలని మోటారు వాహ న తనిఖీ అధికారి ఆయుష ఉస్మాని అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో గల ఆర్టీవో కార్యా లయంలో వాహన సోదరులతో యజమానులతో రోడ్డు భద్రతపై అవగా హన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష ఉష్మని మాట్లాడుతూ టూవీలర్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని. అధిక స్పీ డ్ తో వాహనాలు నడపవద్దని ఆమె కోరారు. రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం రాజు బాబు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై మొదటినుండే అవగాహన పెంపొందించుకోవాలని, అ ప్పు డే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించపోవడం అధిక స్పీడ్ తో వా హనాలు నడపడం వలన ఎక్కువ ప్రమాదాలకు ద్విచక్రవాహనదారులు గురవుతున్నాయని ఆయన తె లిపారు. వాహనాలను అధిక వేగంతో నడపడం వల న అత్యవసర సమయాలలో వాహనాన్ని నియం త్రిం చడం కష్టమవుతుందని అటువంటి సమయాలలో ప్రమాదాలకు గుర్తెయి ప్రాణాలు పోగొట్టుకుం టున్నార న్నారు. ఈ సమావేశంలో కార్యాలయ పరిపాలనాధికా రి వి శ్రీనివాసచార్యులు, కార్యాలయ ఉద్యోగులు ఎస్ పవన్ కుమార్, శ్రీమతి వీవీఎస్ కమల చౌదరి, సునీల్ నాయక్ ఉన్నారు.





# రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నరసరావుపేట, ప్రజాపాలన :** నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా "గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన, ఆవుల అందాల పోటీలు" 23-01-2021నుండి 29-01-2021 వరకు వారం రోజుల పాటు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో రాష్ట్ర నలుమూలల నుం డి రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్న తరుణంలో అన్ని వసతులతో సిద్ధమైన నరసరా వుపేట ఒంగోలు జాతి పశుబలప్ర దర్శన ప్రాంగణాన్ని సందర్శించిన శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి నిర్వాహకులకు దిశా నిర్దేశం చేస్తూ వీక్షకులకు,రైతులకు ఎటువం టి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

దూరప్రాం తాల నుండి వచ్చే పశు పోషకులకు రాత్రిపూట వచ్చే రైతు సోదరులకు వసతి మరియు భోజనం సదుపా యాలకు ఈక్రింది ఫోన్ నెంబర్లును సంప్రదించగలరు. చల్లా కొండారెడ్డి, పెట్లూరివారిపాలెం గ్రామం 9666787998, తోట వీరయ్య, నరసరావుపేట - 7013535992, కరుకుంట్ల శివారెడ్డి, నరసరావుపేట , 9059774480, చిలకబాబు, నరసరావు పేట, 9010650431, ఎం వెంకటేశ్వరరెడ్డి, నరసరావు పేట, 9396280112. 22వ తేది నుండి 29వ తేదీ వరకు వీరిని ఏసమయం లోనైన సంప్రదించవచ్చునని తెలిపారు.

## బిజెపి ప్రభుత్వం రోజురోజుకీ పెంచుతున్న డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలి

### ఎపి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అట్లూరి విజయ్ కుమార్




**నరసరావుపేట. ప్రజాపాలన :** ఆలిండియా యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఈ రాష్ట్ర రథసారథులు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక నరసరావుపేటలోని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి జాయింట్ కలెక్టర్ కార్యాలయం గేటు ముందు పెరుగుతున్న డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి అనే నినాదంతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆలిండియా యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఈ రాష్ట్ర రథసారథులు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు స్థానిక నర్సరావుపేట లోనే స్టేట్ యువజన కాంగ్రెస్ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ మిత్రు లతో హీరో జాయింట్ కలెక్టర్ ఆఫీస్ గేటు వద్ద పెంచిన డీజిల్ ధరలు పెట్రోల్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మోడీ ఆకృత్యా కార్యక్రమాల వల్ల ప్రజలు విసుగు చెంది వేసారిపోయిన ఈ సందర్భంలో కరోనా కష్టకాలంలో ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న ఇటువంటి పరిస్థితుల్లో రోజురోజుకి పెట్రోల్, డీజిల్ ధర పెంచుకుంటూ పోయి సామాన్య ప్రజల నడ్డి నడ్డివిరిచే ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ ఏ దేశంలో కనీవిని ఎరుగని రీతిలో మన దేశంలో క్రూడ్ ఆయిల్ తక్కువగా ఉన్నా కూడా మరి మన దేశంలో ఇంత రీతిగా పెంచటం చాలా బాధాకరం అనిపిస్తుంది, ఇదే విధంగా పెంచుకుంటూ పోతే వంద రూపాయలకు పైగా పెరిగే విధంగా ఈ ప్రభుత్వం చేస్తూ ఉంటే మా నాయకులు ఈ దేశ యువరాజు రాహుల్ గాంధీ నాయకత్వం తో మోడీ మెడలు వంచి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి పేద ప్రజలకు అండగా నిలిచే రాహుల్ గాంధీ ని ప్రధాని చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ తరఫున తెలియజేస్తున్నానని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు, మరీ ముఖ్యంగా అనేక మైనటువంటి ప్రజావ్యతిరేక విధానాలతో ప్రభుత్వం రన్ చేస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదు మా నాయకులు ఆదేశం మేరకు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ప్రజలకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ద్వారా ఉద్యమాలు చేపడతామని ప్రతి ఒక్కరికి యువజన కాంగ్రెస్ మిత్రులను యువజన కాంగ్రెస్ పెద్దల నాయకత్వంలో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టూడెంట్ యువజన నాయకులు పాల్గొన్నారు.

## నేటితో ఆధునిక వ్యవసాయ పరికరాలపై శిక్షణ పూర్తి




**వేటపాలెం, ప్రజాపాలన:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధ్వర్యములో స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో గత 30 రోజులగా నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఆధునిక వ్యవసాయ పనిముట్లు పరికరాలపై శిక్షణ శుక్రవారం తో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ అన్నారు. తమ కళాశాలలోని ఎ.పి.యస్.యస్.డి.సి సీమెన్స్ స్కిల్ డేవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో నాబార్డు వారి సహకారముతో అగ్రికల్చర్ మెషీన్ ఆపరేటర్ కోర్సు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొన్న నాబార్డ్ బ్యాంక్ డిస్ట్రిక్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతు శిక్షణ పొందిన విద్యార్ధులు ఆధునిక వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. ఆధునిక వ్యవసాయరంగములో నూతన ఆవిష్కరణలతో వ్యవసాయాన్ని అభివృద్ధి పధములో కొనసాగించాలన్నారు శిక్షణా కార్యక్రమములో అత్యధునిక వ్యవసాయ పరికరాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమమును విజయవంతముగా పూర్తి చేసిన నిరుద్యోగ యువతను అభినందించారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లును అందజేశారు. ఈ కార్యక్రమములో కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్, రూడ్ సెట్ డైరక్టర్ జి. సూర్యనారాయణ మూర్తి, ప్రకాశం జిల్లా డి.యస్.డి.ఓ ఆర్ లోకనాధం, డాక్టర్ యస్. ఇంద్రనీల్, యంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇమ్మానియేల్, సెంటర్ ఇన్ చార్జి ఇ. రామకృష్ణ, యం. బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలీయైన ఉపాధ్యాయురాలిని సన్మానించిన హెడ్ మాస్టర్



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండల పరిషత్ పాఠశాలో విధులు నిర్వహిస్తున్న కోలమూడి సౌజన్య బదిలీ పై సంతమాగులూరు మండలం పరిటాలవారిపాలెంకు వెళుతున్న సందర్భంగా శుక్రవారం స్కూల్ హెడ్ మాస్టర్ కె రవిబాబు సాదరంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సౌజన్య సుమారు పది సంవత్సరాల నుంచి నాయునిపల్లి పాఠశాలలో అందరితో కలిసి లౌక్యంగా విధులు నిర్వహించేవారని, విద్యార్థులకు విద్యతో పాటు కల్చరల్ ప్రోగ్రామ్స్ కూడా చేయించేవారని అలగే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పరచేవారన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా మాజీ ఎంపిపి బండ్ల తిరుమలదేవి, రిటైడ్ డిప్యూటీ డిఈ ఓ జయరాజు(పర్చూరు), బండ్ల బాబు, వైస్ చైర్ పర్సన్ వి.అనూష, పేరెంట్ కమిటీ చైర్మన్ జి.సదాశివరావు, బి.గంగాధర్, శీరాం గోవర్ధనరావు, పి.రమేష్, భార్గవ్ తదితర ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నాతాని



**నరసరావుపేట, ప్రజాపాలన :** సంక్రాంతి సంబరాలలో భాగంగా నరసరావుపేట నందు శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రైతులకు వ్యవసాయానికి ఎంతో సహాయపడే వృషభ జాతి కి పూర్వ వైభవం తెచ్చే దిశగా ఈ నెల 23వ తారీఖున జిల్లా స్పోర్ట్స్ స్టేడియం లో జరగనున్న ఎద్దుల బండ లాగుడు పోటీలకు విరాళంగా పట్టణానికి చెందిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వేంకటేశ్వర్లు లక్ష రూపాయలు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా లైసెన్స్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మసాని కమలాకర రెడ్డి , కళాశాల ఇంఛార్జి పల్లె వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాతాని వేంకటేశ్వర్లుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఉపకులపతిగా ప్రొ. జింకా రంగ జనార్ధన్



**అనంతపురం, జనవరి 22 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతి పెద్ద విశ్వవిద్యాలయం జవహర్లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం , ఎంతో ఘన చరిత్ర అలాగే అన్ని రకాలవెనుకబడ్డ చదువుల నిలయంగా పేరొందిన ప్రదేశాల్లో అనంతపురం జిల్లా మొదటిది.. ఈ విశ్వవిద్యాలయానికి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఎంతో అనుభవం ఉన్న ప్రొఫెస్సర్ జింక రంగ జనార్ధన్‌ని ఉపకులపతిగా నియమించడమైనది. ప్రొఫెస్సర్ జింక రంగ జనార్దన్ తాడిపత్రి నగరంలో పుట్టి తన విద్యాభ్యాసం అంతా అనంతపురం నగరంలోనే బి. టెక్ మరియు పి హెచ్ డి జె ఎన్ టి యు , పోస్ట్ డాక్టరేటు సౌత్ కొరియాలో చేసారు. 1992 లో అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెం ట్ ప్రొఫెస్సర్ గా చేరి ప్రొఫెస్సర్, హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రిన్సిపాల్ , కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. తన అపార అనుభవానికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చింది. విశ్వవిద్యాలయం ఉపకులపతిగా వెనుకబడ్డ తరగతులకు చెందిన ప్రొ.జింక రంగ జనార్దన్‌ని నియమించడం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబెద్కర్ రాజనీతి మూవ్మెంట్ సెంట్రల్ కమిటీ సభ్యులు డాక్టర్‌హొ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర ఎస్సి ఎస్టీ గజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంజనీర్ రవి శంకర్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్, కోశాధికారి బాయినేనిహొనాగేంద్ర ప్రసాద్, దామోదర్ ఉపాధ్యక్షులు వి సురేష్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

## టిడ్కో ఇండ్ల అనుమతి పత్రాలు పంపిణీ



**పొన్నూరు, ప్రజాపాలన :** పొన్నూరు పట్టణం లోని టిడ్కో ఇండ్ల అనుమతి పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. 11, 12 సచివాలయాల పరిధిలోని 20,21, 22వార్డుల లబ్దిదారులకు ప్లాట్ల పట్టాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు వడ్రాణం ప్రసాద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. రూత్ రాణి, మొహమ్మద్ జిలాని, సలీమా బేగం, షేక్ నయీమ్ భాష, షేక్ అఫ్రోజ్, డక్కు మల్ల రవి బర్కత్ తదితర వైఎస్ఆర్ సీపీ నాయకులు మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ భూ కుంభకోణం: సిట్ గడువు పొడిగింపు

**అమరావతి, జనవరి 22 (ప్రజాపాలన) :** విశాఖ భూముల వ్యవహారంపై సిట్ గడువు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 28 నాటికి ఈ వ్యవహారంపై నివేదిక సమర్పించాల్సిందిగా సిట్‌ను ప్రభుత్వం ఆదేశించింది. 2019 అక్టోబరు 17న విశాఖ, పరిసర మండలాల్లో భూముల కొనుగోళ్ల వ్యవహారంపై ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కోవిడ్ లాక్‌డౌన్‌తో సిట్ కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడింది. లాక్‌డౌన్ అనంతరం 2020 జూన్ 10 నుంచి తిరిగి సిట్ దర్యాప్తు కొనసాగుతుంది. ఫిబ్రవరి 28 నాటికి నివేదిక సమర్పించాల్సిందిగా సిట్‌కు ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.





వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ వారి నూతన డైరీ & క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ నాయకులు నరసింహారెడ్డి, వైఎస్సార్ విద్యుత్ యూనియన్ నాయకులు నరసరావుపేట డివిజన్.

# ఐఏఎస్..లలో డెడ్ ఇన్వెస్ట్‌మెంట్ టెన్షన్

**విజయవాడ, జనవరి 22, (ప్రజాపాలన) :** ఏపీలో రాజధాని వికేంద్రీకరణకు సర్వం సిద్ధమవుతున్న వేళ ప్రభుత్వం ఉద్యోగుల్లో కొత్త టెన్షన్ మొదలైందట. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను చేసింది ఏపీ ప్రభుత్వం. అధికారికంగా తేదీ ఖరారు కాకున్నా.. ఉగాదినాటికి విశాఖ నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోందనే చర్చ జరుగుతోంది. అయితే రాజధాని విశాఖకి తరలించే విషయం కంటే ఉద్యోగులను మరో సమస్య పట్టి పీడిస్తుందట.ఏ ఇద్దరు అధికారులు కలిసినా నెల తిరిగే సరికి కట్టే వాయిదాలతో తమ చేతి చమురు గట్టిగానే వదులుందని లెక్కలేస్తున్నారట.ఏపీలోని ఐఏఎస్, ఐపీఎస్ వర్గాల్లో ఇన్వెస్ట్ మెంట్ టెన్షన్ పట్టుకుందట. గత ప్రభుత్వ హయాంలో ఏపీలో పని చేసే అఖిల భారత సర్వీసుల అధికారులకు అమరావతిలో భూములను కేటాయించారు. కోర్ క్యాపిటల్ ఏరియాలోనే వీరికి భూముల కేటాయింపు జరిగింది. అప్పట్లో గజం విలువ 1500 రూపాయలుగా ఉంటే.. అన్ని రకాల వసతులు కల్పిస్తాం.. రోడ్లేస్తాం.. అన్ని రకాల కనెక్టివిటీలు కల్పిస్తామని చెప్పి.. గజం ధరను 5వేల రూపాయలుగా ఫిక్స్ చేసి ఒక్కొక్కరికి 500 గజాలను కేటాయించింది నాటి ప్రభుత్వం.
దాదాపు 400 మందికి పైగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు 500 గజాల చొప్పున స్థలాన్ని తీసుకున్నారు. దీనికోసం బ్యాంకుల్లో అప్పులు తీసుకుని నెలకు 33 వేల రూపాయల చొప్పున ఈఎంఐ కట్టేలా లోన్ కెళ్లారు చాలా మంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం.. పరిపాలనా రాజధానిగా విశాఖను ఎంపిక చేయడంతో వారి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్టయిందట. ఇప్పుడు ఇదే అంశంపై పలువురు ఐఏఎస్సుల్లో చర్చ జరుగుతోన్నట్టు సమాచారం.
తమకు కేటాయించిన భూమి ఎక్కడో మారుమూల ఉంది. పోనీ.. ఇక్కడ రాజధాని ఉంటుందా అంటే అదీ లేదు. రాజధాని ఉన్నా.. లేకున్నా తమ భూమి ధరైనా పెరుగుతుందన్న గ్యారెంటీ లేదు. సమీప భవిష్యత్‌లో అది కన్పించడం లేదన్నది ఇన్నర్ సర్కిల్స్‌లో జరిగే సంభాషణల్లో వాపోతున్నారట పలువురు ఐఏఎస్సులు. ఏదో ఇన్వెస్ట్ మెంట్ రూపంలో ఓ ఆస్తిని కూడబెట్టుకుందామనే ఉద్దేశంతో సేవింగ్స్‌ను ఈ విధంగా మళ్లిస్తే.. అది కాస్త డెడ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా మారిపోతోందని ఆవేదన చెందుతున్నారట. రాజధాని తరలింపు సాధ్యాసాధ్యాలు.. లాభ నష్టాల కంటే తమకు వ్యక్తిగతంగా జరుగుతున్న నష్టం పైనే ఎక్కువ మదనపడుతున్నారట. అటు బయట చెప్పుకోలేక.. ఇటు దిగమింగలేక సతమతమవుతున్నారట పలువురు అధికారులు.

# ఒక్కటవుతున్న సోము వ్యతిరేకులు



**గుంటూరు, జనవరి 22, (ప్రజాపాలన) :** తిరుపతి ఉప ఎన్నికలను బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తెలంగాణలో మాదిరి ఇక్కడ కూడా ఉప ఎన్నికలో గెలిచి చూపించాలన్నది ఆయన ఆలోచన. లేకుంటే తనపై వైరి వర్గం పార్టీలో పైచేయి సాధించే అవకాశం ఉంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో తిరుపతిలో గెలవకపోయినా రెండో స్థా నంలో ఉండేందుకు సోము వీర్రాజు ప్రయత్నాలు ప్రారంభించారంటు న్నారు. తనకు నమ్మకైన నేతలను ఇప్పటికే తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో దింపి ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్నారు.నిజానికి బీజేపీ సాధారణ ఎన్నికల్లోనే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. 175 నియోజకవర్గాల్లో ఎక్కడా రెండో స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో గెలుపును ఆశించడం అత్యాశే అవుతుంది. అయితే తెలంగాణలో బీజేపీ గెలవడంతో ఇక్కడి నేతలకు సమస్యగా మారింది. ప్రధానంగా సోము వీర్రాజుపై ఇప్పటికే వైరి వర్గం కత్తులు నూరుతుంది. తమను పట్టించుకోవడం లేదని, తాము పార్టీలోకి మారిన ప్రయోజనాలకు సోము వీర్రాజు అడ్డంగా ఉన్నారని భావిస్తున్నారు.అందుకే సోము వీర్రాజును వ్యతిరేకిస్తున్న నేతలంతా పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదు. జీవీఎల్ నరసింహారావు, విష్ణు వర్ధన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి వంటి నేతలే ఆయనకు సహకరిస్తున్నారు. నిజం చెప్పాలంటే సోము వీర్రాజు కూడా వీరినే నమ్ముకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ, సుజనా చౌదరి, కంభంపాటి హరిబాబు, పురంద్రీశ్వరి వంటి వారు దూరంగా ఉంటున్నారు. వీరందరికీ సరైన సమాధానం చెప్పాలంటే తిరుపతి ఉప ఎన్నికలో మంచి పెరఫార్మెన్స్ ను చూపడమే సోము వీర్రాజు ముందున్న లక్ష్యం.తిరుపతి ఉప ఎన్నికలో బీజేపీ, జనసేన కలసి పోటీ చేస్తున్నాయి. అభ్యర్థి ఎవరన్నది ఇంకా నిర్ణయం కాకపోయినా కలసి పోటీ చేస్తాయి. గత ఎన్నికల్లో బీజేపీ?కి ఇక్కడ 16 వేల ఓట్లు వచ్చాయి. జనసేన మద్దతు ఇచ్చిన బీఎస్పీ అభ్యర్థికి 20 వేల ఓట్లు వచ్చాయి. అయితే ఈసారి రెండు కలసినా లక్ష ఓట్లు వస్తే గొప్ప అని విశ్లేషకులు సయితం చెబుతున్నారు. సెకండ్ ప్లేస్ లో టీడీపీకే ఎక్కువ అవకాశాలున్నాయంటున్నారు. ఈ నేపథ్యంలోనే సోము వీర్రాజు రామతీర్థం టు కపిలతీర్థం రథయాత్ర చేపట్టారంటున్నారు. ఎన్ని ఫీట్లు చేసినా బీజేపీకి ఓట్లు రావడం అనుమానమే.

# బ్యాంక్ అకౌంట్లలోకే యూరియా సబ్సిడీ

**న్యూఢిల్లీ, జనవరి 22, (ప్రజాపాలన) :** కొత్త స్కీమ్ తీసుకొచ్చి రైతులకి కేంద్రంగుడ్‌న్యూస్ చెప్పింది. దీనితో మోదీ సర్కార్ బడ్జెట్ 2021లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనపడుతున్నాయి. అన్న దాతలకు ప్రసన్నం చేసుకోవడానికి ఈ కొత్త పథకం తీసుకు రానున్నట్టు తెలుస్తోంది అని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ కొత్త పథకం ద్వారా మళ్లీ నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి డబ్బులు పంపించే అవకాశాలు కనపడుతున్నాయి. యూరియా సబ్సిడీ డబ్బును రైతుల బ్యాంక్ అకౌంట్ల లోకి పంపే ఛాన్స్ ఉంది. ఇది ఇలా ఉండగా వచ్చే బడ్జెట్ లో రూ.80 వేల కోట్ల అదనపు యూరియా సబ్సిడీని ఫెర్టిలైజర్ అండ్ కెమికల్స్ మంత్రత్వ శాఖ కోరింది. 2020 నవంబర్‌లో ఆత్మనిర్భర్ భారత్ కింద ప్రకటించిన రూ.65 వేల కోట్లు ఇది అదనమని అర్థం అవుతోంది. అయితే ఈ డబ్బులు నేరుగా రైతులు ఖాతాల్లోకి పంపనున్నారు. విశ్వాసనీయ వర్గాలు కూడా యూరియా సబ్సిడీ డబ్బును రైతుల బ్యాంక్ అకౌంట్లలోకి నేరుగా పంపించే ఛాన్స్ ఉందని అంటున్నారు. మోదీ సర్కార్ ఫర్టిలైజర్ కంపెనీలకు కాకుండా డైరెక్ట్‌గా రైతులకే ఈ డబ్బులు పంపించాలని భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు డీబీటీ స్కీమ్ కేంద్రం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎలా అయితే గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే సబ్సిడీ డబ్బులు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లోకి వచ్చేస్తాయో అదే విధంగా యూరియా కొన్న రైతుల ఖాతాల్లోకి డబ్బులు వచ్చేస్తాయి.

# తమిళనాడులో కమల్ దారెటు...

**చెన్నై, జనవరి 22 (ప్రజాపాలన) :** తమిళనాడు ఎన్నికలకు ఇంకా మూడు నెలలు మాత్రమే సమయం ఉంది. అన్ని పార్టీలూ ప్రచారాన్ని ప్రారంభించాయి. ఈసారి తమిళనాడులో ఎవరిది గెలుపు అన్న చర్చ సాగుతోంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో హంగ్ అసెంబ్లీ ఏర్పడినా ఆశ్చర్యం లేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం కమల్ హాసన్ కు చెందిన మక్కల్ నీది మయ్యమ్ పార్టీ కారణమవుతుందంటున్నారు. కమల్ హాసన్ కింగ్ మేకర్ అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యమ్ పార్టీని స్థాపించి రెండేళ్లు అవుతుంది. ఆయన వివిధ ఎన్నికల్లో పోటీ చేసినా పెద్దగా ఫలితాలు రాలేదు. దీంతో కమల్ హాసన్ పార్టీపై అంచనాలు పోయాయి. ఆయనకు ఏ వర్గమూ అండగా లేదని, ఆయన అభిమానులు తప్పించి కమల్ హాసన్ వైపు ఎవరూ చూడలేదని ఆ



ఎన్నికల సందర్భంగా రాజకీయ విశ్లేషణలు వెలువడ్డాయి. అయితే ఆ ఎన్నికలు వేరు. సాధారణ ఎన్నికలు వేరంటున్నారు. ప్రధానం గా రజనీకాంత్ ఎఫెక్ట్ ఈ ఎన్నిక లపై ఖచ్చితంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రజనీకాంత్ పార్టీ పెట్టకపోయినా, ఆయన ఎవరికీ మద్దతు ప్రకటించ కపోయినా ఆయనను అభిమానించే వారంతా కమల్ హాసన్ వైపు చూసే అవకాశాలు ఎక్కువగా కన్పి స్తున్నాయి. కమల్ హాసన్, రజనీ కాంత్ మంచి స్నేహితులు కావడం తో పాటు తొలి నుంచి రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడాన్ని కమల్ హాసన్ స్వాగతించారు.దీంతో పాటు రజనీకాంత్ రాజకీయాల్లోకి రాకపో వడానికి బీజేపీ కూడా కారణమన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. అధికార అన్నాడీఎంకే, ప్రతిపక్ష డీఎంకే ల పట్ల విసిగిపోయిన తటస్థ ఓటర్లు కమల్ హాసన్ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలున్నాయం టున్నారు. రజనీకాంత్ అభిమాను లు సయితం కమల్‌హాసన్‌కే జైకొట్టే అవకాశాలున్నాయి. దీంతో కమల్ హాసన్ ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు.

# రెండు, మూడు జిల్లాల్లోనే పట్టు...

**ఒంగోలు, జనవరి 22, (ప్రజాపాలన) :** తెలుగుదేశానికి రోజులు అట్టే బాగులేవు అని చెప్పాలి. తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉత్తర కోస్తా పార్టీగానే మిగిలిపోయింది అన్నది చేదు నిజం. 23 జిల్లాల టీడీపీని 13 జిల్లాలకు తెచ్చిన చంద్రబాబు చివరకికి ఏడు జిల్లాలనే నమ్ముకుంటున్నారు. వైసీపీ ఆవిర్భావంతో రాయలసీమలోని నాలుగు జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం టీడీపీ నుంచి చేజారాయి. గత 2014 ఎన్నికల్లో కూడా టీడీపీ ఎక్కువగా ఉత్తర కోస్తా నుంచే సీట్లు గెలుచుకుందన్నది ఈ సందర్భంగా గమనార్హం.తెలుగుదేశం పార్టీకి ఇపుడు వైసీపీతో పాటు బీజేపీ నుంచి కూడా ముప్పు పొంచి ఉందని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి ఆయువు పట్టుగా భావిస్తున్న ఉత్తర కోస్తా జిల్లాల్లో వేలూ కాలూ బీజేపీ పెడుతోంది. తమకూ అక్కడ వాటా కావాలని ఆ పార్టీ పట్టుపడుతోంది. ఈ మొత్తం రాజకీయ పోరాటంలో ఎక్కువగా నష్టపోయేది మాత్రం టీడీపీయే అని కచ్చితంగా చెప్పాలి. ఎందుకంటే అధికారంలో వైసీపీ ఉంది. కేంద్రంలో బీజేపీ ఉంది. ఎటూ కాని స్థితిలో ఉన్న టీడీపీ నుంచే వలసలను ప్రోత్సహిం చడానికి బీజేపీ రెడీ కావడంతో ఉత్తర కోస్తాలో టీడీపీకి ఎన్ని జిల్లాలు గట్టిగా మిగులుతాయి అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది.ఇదిలా ఉంటే గోదావరి జిల్లాలకు చెందిన కరడు కట్టిన బీజేపీ నేత సోము వీర్రాజుని ఏరి కోరి మరీ పార్టీ ప్రెసిడెంట్ ని చేసింది అధినాయకత్వం. దాంతో ఆయనకు గోదావరి జిల్లాలు సహా ఉత్తరాంధ్రాలో బీజేపీని పటిష్టం చేయాల్సిన గురుతర బాధ్యత నెత్తి మీద పడింది. సోము తనను తాను రుజువు చేసు కోవడంతో పాటు సహజంగానే టీడీపీని రాజకీయంగా తగ్గించాలని మాస్టర్ ప్లాన్ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన చూపు ఉత్తరాంధ్రా జిల్లాల మీద పడింది. మూడు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ నేతలకు సోము గేలం వేస్తున్నారు. ఆయన జాతీయ నాయకత్వం తరపున వారికి గట్టి హామీలే ఇస్తున్నారు. దాంతో ఎటూ ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నేతలకు బీజేపీ ఆశాకిరణంగా మారుతోందా అన్న చర్చ అయితే వస్తోంది.ఒక వైపు వైసీపీ ఉత్తరాంధ్రా జిల్లాల మీద ఎప్పటి నుంచో దృష్టి పెట్టింది. ఆ పార్టీ చేతిలో సీమతో సహా ఆరు జిల్లాలు గట్టిగానే ఉన్నాయి. మరో మూడు నాలుగు జిల్లాలు కలుపుకుంటే ఏపీలో మళ్లీ అధికారం గ్యారంటీ అన్నట్లుగా పావులు కదుపుతోంది. అందుకే ఉత్తరాంధ్రా మీద ఫోకస్ గట్టిగా పెట్టింది. విశాఖను పాలనారాజధానిగా చేస్తామని కూడా చెబుతోంది. ఇక బీజేపీ కూడా ఇటు వైపే చూస్తోంది. పవన్ జనసేన తరపున గోదావరి జిల్లాల మీద గురి పెట్టారు. మొత్తానికి చూసుకుంటే టీడీపీకి నికరంగా మిగిలేవి కృష్ణా, గుంటూరు జిల్లాలేనా అన్నట్లుగా ఏపీలో పొలిటికల్ సీన్ ఉంది. అదే కనుక జరిగితే ఎక్కడి 23 జిల్లాల పార్టీ, మరెక్కడ రెండు జిల్లాల టీడీపీ అన్నట్లుగా సొంత పార్టీ వారే మథన పడే పరిస్థితి ఎదురవుతోంది అంటున్నారు.

# మిత్రులకు స్టాలిన్ బై..బై



**చెన్నై, జనవరి 22 (ప్రజాపాలన) :** డీఎంకే అధినేత స్టాలిన్ ఊహించినట్లుగానే జరుగుతుంది. ఆయన అనుకున్నట్లు అంతా సాఫీగానే వెళుతుంది. తాను ఏదైతే అంచనా వేశారో అది నిజమవుతుంది. అవును.. స్టాలిన్ తన మిత్రపక్షాలను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నారు. వారంతట వాళ్లే కూటమి నుంచి తప్పుకునేలా స్టాలిన్ ప్లాన్ వేశారని అనిపిస్తుంది. జరుగుతున్న సంఘటనలను బట్టి చూస్తే కూటమిలోని అనేక పార్టీలు డీఎంకేకు దూరంగా జరిగేందుకు సిద్ధమయ్యాయి.తమిళనాడులో కూటములతోనే ప్రాంతీయ పార్టీలు ఎప్పుడైనా అధికారంలోకి వస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకేలు కూటములతో ప్రతి ఎన్నికలోనూ బరిలోకి దిగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటములతోనే వెళ్లాలని నిర్ణయించాయి. అయితే కూటమిలోని పార్టీలు ఎక్కువ స్థానాలను ఆశిస్తున్నాయి. తమిళనాడులో ఉన్న 234 అసెంబ్లీ స్థానాల్లో తన కూటమిలోని ఉన్న పార్టీలకు ఎక్కువ స్థానాలను కేటాయిస్తే మరోసారి అధికారానికి దూరం అవుతామన్న ఆందోళన స్టాలిన్ లో ఉంది.గత ఎన్నికల్లోనూ కూటమిలోని పార్టీలు ఎక్కువ స్థానాల్లో విజయం సాధించలేకపోవడంతోనే డీఎంకే అధికారానికి దూరమయింది. అందుకే ఈసారి స్టాలిన్ ఆ తప్పు చేయదలచుకోలేదు. డీఎంకే కూటమిలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఎండీఎంకే, డీపీఐ, ఐయూఎంఎల్, మణిదనేయ మక్కల్ కట్చి వంటి పార్టీలున్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ దాదాపు 60 స్థానాలను కోరు తుంది. అయితే ఇరవైకి మించి ఇవ్వలేమని స్టాలిన్ తెగేసి చెబుతున్నారు.ఇక వైగో నేతృత్వంలోని ఎండీఎంకే పార్టీ పదిహేను స్థానాలను ఆశిస్తుంది. ఈ మేరకు డీఎంకే అధినేత స్టాలిన్ కు ఆ పార్టీ తేల్చి చెప్పింది. అయితే స్టాలిన్‌మాత్రం ఆ పార్టీకి అన్ని స్థానాలను ఇచ్చేందుకు సుముఖంగా లేరు. దీంతో వైగో పార్టీ కూటమి నుంచి తప్పుకునే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా స్థానాల కేటాయింపులో అసంతృప్తిగా ఉంది. అయితే కాంగ్రెస్ కూటమి నుంచి తప్పుకునే అవకాశాలు లేవు. మిగిలిన పార్టీలు మాత్రం డీఎంకే అధినేత స్టాలిన్ వైఖరిపట్ల అసంతృప్తిగా ఉన్నాయి. అవి ఏ క్షణంలోనైనా కూటమి నుంచి తప్పుకునే అవకాశాలు మాత్రం పుష్కలంగా కన్పిస్తున్నాయి.

# బెంగాల్‌లో స్పీడు పెంచిన ఈసీ

**కోల్‌కత్తా, జనవరి 22 (ప్రజాపాలన) :** బెంగాల్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు ప్రత్యర్థులపై పైచేయి సాధించడానికి ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నాయి. మరీ ముఖ్యంగా ఇటీవల పార్టీని వీడి కమళం గూటికి చేరిన నేతలతో తృణముల్ ఇరకాటంలో పడుతోంది. ఇక టీఎంసీని వీడిన నేతలను సీఎం మమతపైనే పోరుకు దిగేలా బీజేపీ గట్టిగానే ప్రణాళికలు రచిస్తోంది. దీనికి అనుగుణంగానే పార్టీ మార్గనిర్ధేశంతో కమలం నేతలు ముందుకు సాగుతున్నారు.అయితే, బీజేపీ కళ్లేం వేయలనుకుంటున్న తృణముల్ గట్టిగానే కమళం నేతలకు బదులిస్తోంది. ఇక ఇటీవల దీదీ పార్టీని వీడి బీజేపీలో చేరిన సువేందు అధికారి.. తృణముల్ సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేస్తూ రెచ్చిపోతున్నారు. ఇటీవలే దీదీ పోటీ చేసే స్థానం నుంచే తాను పోటీ చేసి.. 50 వేల ఓట్లతో ఓడిస్తానం టూ దీదీని హెచ్చరించారు. ఇక సువేందు అధికారికి సైలెంట్ చేయడానికి తృణముల్ పరోక్షంగా రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. దీనిలో భాగంగానే తాజాగా సువేంద్ అధికారికి.. టీఎంసీ నేత, ఎంపీ అభిషేక్ బెనర్జీ లీగల్ నోటీసులు పంపినట్టు తెలుస్తోంది.సువేంద్ అధికారి ఖెజూరీలో మాట్లాడుతూ తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే క్షమాపణలు చేప్పాలని బెనర్జీ డిమాండ్ చేశారు. 36 గంటల్లోగా స్పందించకపోతే క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకుంటామని గట్టిగానే హెచ్చరించారు. సువేందు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయనపై ఉన్న పలు క్రిమినల్ కేసులను మరిచిపోయినట్లున్నారన్నారు. శారదా చిట్‌ఫండ్, నారద కేసుల్లో సువేందు నిందుతుడుగా ఉన్నారంటూ వెల్లడించారు.

# ఆలయంలో సీసీ కెమెరాలు

**పిఠాపురం జనవరి 22, (ప్రజాపాలన) :** విగ్రహాలధ్వంసం దుశ్చర్యల నేపథ్యంలో ఆలయాలను,వాటి ఆస్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వంతోపాటు ఆయా ఆలయాల కమిటీలు,భక్తులుకూడా బాధ్యతలు తీసుకోవాలని,ఇందుకు ప్రభుత్వ సూచనలమేరకు తప్పనిసరిగా ఆలయాలకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని పిఠాపురం పట్టణ ఎస్సై శంకరరావు కోరారు.పిఠాపురం పట్టణం జగ్గయ్యచెరువు కాలనీవద్ద సామర్లకోట రోడ్డులో ఉన్న సాయి బాబా ఆలయానికి పిఠాపురం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు సమకూర్చిన సీసీ కమెరాల ఏర్పాటును ఎస్సై శంకరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై శంకరరావు,ఆలయ నిర్మాణ దాత నాళం నారాయణరావు,అర్బన్ బ్యాంకు ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఓరుగంటి వీరబాబు, అడబాల గోపాలకృష్ణ,విశ్వనాధుల రమధ,జీ.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వదలని వింత వ్యాధి

**ఏలూరు, జనవరి 22 (ప్రజాపాలన) :** పశ్చిమగోదావరి జిల్లాలో వింత వ్యాధి కలకలం రేపుతోంది. ముందుగా ఏలూరులో మొదలై చాలా మందిని వణికించిన వింత వ్యాధి తాజాగా పూళ్లలో కూడా మొదలైంది. అక్కడ ఎందుకు అలా కళ్ళు తిరిగి పడిపోతున్నారు అనేవిషయం తెలియకుండానే ఇప్పుడు దెందులూరు మండలంలో కూడా ఈ వ్యాధి కలకలం రేపుతోంది. దెందులూరు మండలం కొమిరేపల్లి గ్రామంలో ప్రజలందరూ ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోతున్నారు. కొమిరేపల్లి గ్రామంలో చాలా మందికి అస్వస్థత చోటు చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. ఇది కూడా అంతుచిక్కని వింత వ్యాధిగా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూడా ఏలూరు, పూళ్ల తరహాలో వింత వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఊరిలో ఇప్పటి దాకా మొత్తం 14 మంది అస్వస్థతకు గురికాగా వారందరినీ ఏలూరు, గుండుగొలనులోని ప్రభుత్వ ఆస్పత్రు లకు తరలిస్తున్నారు. అసలు దీనికి కారణం ఏమిటి అనేది మాత్రం తెలియడం లేదు.

# కారు ఢీకొని యువకుడు మృతి

**ఏలూరు జనవరి 22,(ప్రజాపాలన) :** పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం పట్టణంలోని దేవరపల్లి తల్లాడ జాతీయ రహదారిపై కారు ఢీ కొని యువకుడు మృతి చెందాడు. జంగారెడ్డి గూడెం పట్టణానికి చెందిన కొయ్యలమూడి పృద్వి గత కొంత కాలంగా లారీ నడుపుకుంటు జీవనం సాగిస్తున్నారు.. బైపాస్ ఎస్.ఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని లారీ మెకానిక్ షెడ్ కు వెళ్లేందుకు రహదారి వెంబడి లారీని నిలుపుదల చేసి, రహదారిని దాటుతుండగా జంగారెడ్డిగూడెం వైపుగా వస్తున్న మారుతీ షిఫ్ట్ కారు పృద్వి ని బలంగా ఢీకొని రోడ్డుకు అవతలి వైపు పొదల్లోకి దూసుకు వెళ్ళింది. దీంతో పృద్వి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడిని ఢీ కొన్న వాహనంలోని వారు పరారయ్యారు. కాగా సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ఎస్.ఐ. కుటుంబరావు పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. ఇదిలా ఉండగా మృతదేహం వద్ద మృతుని కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

# కారులో మంటలు..తప్పిన ప్రమాదం

**పిఠాపురం జనవరి 22, (ప్రజాపాలన) :** పిఠాపురం మహారాజాకోట ఆవరణలోగల మున్సిపల్ వాటర్ ట్యాంకులవద్ద పార్క్ చేసిఉన్న ఒక కారులోంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగి,కారు సగభాగం దగ్ధమైంది.వివరాల్లోకి వెళ్తే.,పిఠాపురం సహస్ర డెంటల్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ హరిణి తన కారును రాజుగారికోట ఆవరణలో పార్కింగ్ చేశారు.కొద్ది సేపటికి ఇంజన్ నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో,అదిచూసిన అక్కడున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది వేంటనే నీళ్ళతో మంటలార్పే ప్రయత్నంచేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈలోగా సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని,మంటలను అదుపుచేశారు.ఇంజన్ లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వలనే ప్రమాదానికి కారణంగా చెబుతున్నారు.ప్రమాదంలో కారు ముందుభాగమంతా దగ్ధమయింది.ఏదేమైనా కార్లలోంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగుతూ దగ్ధమవుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి.

## ఇరిగేషన్ ప్రాజెక్టులకు అడ్డంకులు



**కాకినాడ, జనవరి 22, (ప్రజాపాలన) :** ఏపీలో చేపట్టే ప్రతి సాగునీటి ప్రాజెక్టుకు ఇబ్బందులు తప్పేలా లేదా.. ప్రస్తుతం ఏపీ ఇరిగేషన్ వర్గాల్లో ఇదే చర్చ జరుగుతోంది. ఇటు కృష్ణా-అటు గోదావరి బేసిన్లల్లో ఏపీ చేపట్టే ప్రాజెక్టులపై డీపీఆర్ల పై కేంద్ర జల శక్తి మంత్రి పెట్టిన మెలికతో ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టులకు డీపీఆర్లు సమర్పించాక, ఇంకేం తలనొప్పులు ఎదురవుతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరిగేషన్ పరంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేసేలా కేంద్రం వ్యవహరిస్తోందనే భావన ఏపీ సర్కారులో వ్యక్తం అవుతోంది. కేంద్రం పెడుతున్న సవాలక్ష ఆంక్షలు.. అనేక రకమైన నిబంధలు చూస్తుంటే ఏపీలో ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు వెళ్తుందా..అనే అనుమానాలు ఇరిగేషన్ వర్గాల్లో వ్యక్తమవుతోన్నాయి. పోలవరం ప్రాజెక్టుతో సహా.. ఇతర ప్రాజెక్టుల విషయంలో కూడా మరింత శ్రద్ధగా ఫోకస్ పెట్టి పనులను చకచకా జరిపించే దిశగా అడుగులు వేస్తుంది. అయితే కేంద్రం నుంచి ఈ తరహా అవాంతరాలు తలెత్తుతుంటే, తాము రూపొందించుకున్న ప్రణాళికలను అమలు చేయడం కష్టమనే భావన కన్పిస్తోంది. కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ రాసిన లేఖలోని అంశాలు.. రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు సృష్టించేవిగా ఉన్నాయనే భావన ఇరిగేషన్ సర్కిల్సులో వ్యక్తమవుతోంది. ప్రస్తుతానికి ఏపీలో రాయలసీమ లిఫ్ట్ వరకే కేంద్రం ఏదో మెలిక పెడుతుందని భావిస్తున్నా.. తాజాగా గజేంద్రసింగ్ షెకావత్ రాసిన లేఖతో.. అసలు మొత్తం ప్రాజెక్టుల నిర్మాణం అనుకున్న రీతిలో, జరగడం ఎంత వరకు సాధ్యమనే భావన వ్యక్తం అవుతోంది. ఇదే సందర్భంలో పాత ప్రాజెక్టులకు ఏమైనా మార్పులు చేర్పులు చేసినా.. వాటికీ డీపీఆర్లు.. పర్మిషన్లు కంపల్సరీ అని తేల్చి చెప్పింది కేంద్రం. ఇప్పుడిదే ప్రభుత్వానికి అతి పెద్ద సవాలుగా మారనుంది. కేంద్రం పంపిన జాబితా ప్రకారం.. ఏపీలో కృష్ణా బేసినులో నిర్మించే 15 ప్రాజెక్టులకు.. గోదావరి బేసిన్లో నిర్మించే నాలుగు ప్రాజెక్టులకు ముందుగా డీపీఆర్లు సమర్పించాలి.. ఆ తర్వాత మిగిలిన పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడీ సమస్యను ఎలా అధిగమించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడినట్లు తెలుస్తుంది. ఈ అంశానికి సంభందించి అమిత్ షాతో జగన్ ఢిల్లీలో కీలక చర్చలు జరిపినట్లు తెలుస్తుంది.

## హ్యాట్రిక్ ఎమ్మెల్యేలే టార్గెట్


**తిరుపతి, జనవరి 22, (ప్రజాపాలన) :** టీడీపీ అధినేత చంద్రబాబు చిత్తూరు జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తన సొంత జిల్లా కావడంతో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా జిల్లాపై పట్టు సాధించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే చంద్రబాబుకు కొంత అడ్వాంటేజీ అయితే ఈసారి ఉంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలుగా రెండుసార్లు గెలిచిన వారు అనేక మంది ఉన్నారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పటికే ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉంది. వాటిని క్యాష్ చేసుకుని పార్టీని బలోపేతం చేయాలని చంద్రబాబు పార్టీనేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఒకే ఒక్క స్థానంలో గెలిచింది. అదీ చంద్రబాబు పోటీ చేసిన కుప్పం నియోజకవర్గంలోనే. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ విజయం సాధించింది. అయితే 2014, 2019 ఎన్నికలలో వైసీపీ గెలిచిన నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉందని చంద్రబాబు గుర్తించారు. వీటితో పాటు బలమైన నేతలు అమర్ నాథ్ రెడ్డి, సుగుణమ్మ వంటి వారు ఈసారి ఎన్నికల్లో గెలుస్తారని అంచనా వేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో నగరి, పీలేరు, చంద్రగిరి, గంగాధర నెల్లూరు, పుంగనూరు నియోజకవర్గా లున్నాయి. నగరిలో 2014, 2019 ఎన్నికల్లో ఆర్కే రోజా గెలిచారు. అక్కడ వైసీపీలో విభేదాలు తలెత్తాయి. ఇక చంద్రగిరిలో రెండు దఫాలుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో మూడు సార్ల నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదే గెలుపుగా ఉంది. ఇక గంగాధర నెల్లూరులో నారాయణస్వామి కూడా రెండు సార్లు విజయం సాధించారు. పీలేరులో చింతల రామచంద్రారెడ్డి కూడా రెండు సార్లు విజయం సాధిం చారు. వీరంతా వచ్చే ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం కోసం కృషి చేయాలి. ఈ ఐదు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలను చంద్రబాబు అలెర్ట్ చేశారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉండటంతో సహజంగా ఉండే వ్యతిరేకతను సానుకూలంగా మలచుకోవాలని సూచించారు. నిత్యం నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై స్పందించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కొంచెం కష్టపడితే ఇక్కడ సులువుగా గెలుపు సాధించవచ్చని నేతలకు చంద్రబాబు నూరిపోస్తున్నారు. నియోజకవర్గంలోనే ఎక్కువ సమయం ఉండేలా ప్లాన్ చేసుకోవాలని చంద్రబాబు వారికి సూచించారు. ఈసారి ఎలాగైనా వైసీపీ నేతల హ్యాట్రిక్ విజయాలను ఆపాలని చంద్రబాబు గట్టిగా భావిస్తున్నారు.

# మాజీ నేతల కల్లోల కామెంట్లు

**విజయవాడ, జనవరి 22, (ప్రజాపాలన) :** టీడీపీ విషయంలో మాజీ నేతలు చేస్తున్న కామెంట్లు కల్లోలం సృష్టిస్తున్నాయి. పార్టీ తరపున లబ్ధి పొంది.. తర్వాత .. ఆయా పదవులను సైతం ఫణంగా పెట్టి బయటకు వచ్చేసిన నాయకులు మౌనంగా ఉండలేక పోతున్నారు. వైసీపీ మెప్పుకోసం మాట్లాడుతున్నారనే అనుకున్నా.. ఆ రేంజ్‌ను దాటి చంద్రబాబును ఏకపక్షంగా కార్నర్ చేస్తున్నారు. గతంలో గన్నవరం ఎమ్మెల్యే వంశీ దూకుడు అందరికీ తెలిసిందే. ఏకంగా చంద్రబాబును, ఆయన కుమారుడు లోకేష్‌ను కూడా కలిసి ఉతికేశారు. అసలు టీడీపీలో ఉన్నప్పుడే చంద్రబాబు, లోకేష్ వంశీని కాదని.. అప్పటి మంత్రి దేవినేని ఉమాకు ప్రయార్టీ ఇవ్వడంతో లోలోన రగులుతూ వచ్చారు. ఇక గత ఎన్నికల్లో గెలిచాక పార్టీకి దూరమవుతోన్న క్రమంలో చంద్రబాబు, లోకేష్.. పార్టీని ఉతికి ఆరేశారు. ఇక, ఆ తర్వాత.. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాలి గిరి కూడా ఒకింత అసహనం ప్రకటించారు. పైగా జిల్లాలో టీడీపీ నేతలను. కమ్మ సామాజిక వర్గాన్ని దారుణంగా టార్గెట్ చేశారు. ఇక కరణం బలరాం కూడా బాబును ముందు స్ట్రాంగ్‌గా విమర్శించినా ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. ఇక విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌తో పాటు తోట త్రిమూర్తులు, అడారి ఆనంద్ కుమార్ ఇలా చాలా మంది పార్టీ నుంచి బయటకు వచ్చాక చంద్రబాబుపై తీవ్రంగా దుమ్మెత్తిపోసినోళ్లే. ఇక, తాజాగా టీడీపీ తరఫున ఎమ్మెల్సీ అయి.. ఆ పదవికి రాజీనామా చేసి మరీ.. పోతుల సునీత వైసీపీకి మద్దతు తెలిపారు. సరే.. రాజకీయాల్లో ఇవన్నీ మామూలే అనుకున్నా.. ఆ తర్వాత టీడీపీపైనా.. ఆ పార్టీ అధినేత చంద్రబాబుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుట్ర కుతంత్ర రాజకీయాలు చేస్తున్నారని బాబుపై విరుచుకుపడ్డారు. దేవున్ని కూడా చంద్రబాబు వదలడం లేదు అని అన్నారు. బాబు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్న ఆమె 20 ఏళ్లు టిడిపిలో పని చేశా ఆ సమయంలో చంద్రబాబు నరకం చూపించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజానికి 20 ఏళ్లుగా బాబు నరకం చూపిస్తే.. ఆమె ఆపార్టీలో ఎందుకు ఉన్నారో? చెప్పలేదు కానీ.. ఈ వ్యాఖ్యలు చేయడం మాత్రం చంద్రబాబు గ్రాఫ్‌ను అమాంతం పడేసింది. ఆ మాటకు వస్తే ఎక్కడో ఉన్న ఆమెను 2014 ఎన్నికల వేళ తీసుకువచ్చి చీరాల సీటు ఇవ్వడంతో పాటు ఆర్థికంగా సాయం చేసినా ఆమె ఓడిపోయారు. ఆ తర్వాత ఆమెకు ఎమ్మెల్సీ కూడా ఇచ్చారు.

ఇదేదో.. రాజకీయంగా ఆమెకు ఎదురైన అనుభవం నుంచి వచ్చిన కామెంట్లు కాదని.. వ్యక్తిగ తంగా ఆమెను చంద్రబాబు టార్గెట్ చేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి గతంలో వైసీపీ నుంచి కూడా నాయకులు జంప్ చేశారు. కానీ, ఎవరూ ఇలా జగన్‌ను వ్యక్తిగ తంగా టార్గెట్ చేయలేదు. కానీ, ఇప్పుడు చంద్రబాబు మాత్రం కార్నర్ అయిపోతున్నారు. పార్టీలో ఏక స్వామ్యం కొనసాగడం, కింది స్థాయి నేతలను పట్టించుకో కపోవడం వంటివే ప్రధాన కార ణాలు అనుకోవాలా? లేక ఇంకేమైనా ఉందా? అనే సందేహాలు వ్యక్త మవుతున్నాయి. తమకు పదవులు ఇచ్చిన చంద్రబాబుపై ఇలాంటి కామెంట్లు చేయడం వెనుక ఏదో జరిగే ఉంటుందనే భావన మాత్రం వ్యక్తమవుతోంది. దీని వెనక వైసీపీ అధిష్టానం డైరెక్షన్ ఉందా? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఏదేమైనా ఇప్పుడు చంద్రబాబు వీటి నుంచి బయటపడడం తక్షణ అవసరంగా నేతలు చెబుతున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## నిమ్మగడ్డ...విజయం సాధించారా?



**విజయవాడ, జనవరి 22, (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చేసింది. దీంతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై నిమ్మగడ్డ రమేష్ కుమార్ డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి ఒకసారి షెడ్యూల్ విడుదలయిన తర్వాత ఎన్నికలను ఆపకూడదని ఎస్ఈసీ తరుపున న్యాయవాది వాదించారు. ఇటు ప్రభుత్వం కూడా కోవిడ్ వ్యాక్సినేన్ ప్రక్రియ నడుస్తున్నందున ఇప్పట్లో ఎన్నికలు జరపలేమని పేర్కొంది. అయితే హైకోర్టు మాత్రం ఇటు ప్రజారోగ్యం, అటు ఎన్నికలు రెండూ ముఖ్యమేనని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎవరికి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంది. ఎన్నికల కమిషన్, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించింది. కానీ హైకోర్టు సూచనలు అమలవుతాయా? అన్నది ప్రశ్నగా మారింది. హైకోర్టు తీర్పుతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు చేయడానికి రెడీ అయ్యారు. ప్రభుత్వం మాత్రం సుప్రీంకోర్టును ఆశ్రయించనుందని తెలుస్తోంది. కానీ గతంలో అనేక రాష్ట్రాల్లో ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే సుప్రీంకోర్టులో కూడా జగన్ ప్రభుత్వానికి ఇదే అనుభవం ఎదురయ్యే అవకాశముందని న్యాయనిపుణులు చెబుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్నికల కమిషన్ కు సహకరించాల్సి ఉంటుంది. నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాత్రం తాను అనుకున్నట్లుగానే ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. నాలుగు దశల్లో పంచాయతీ ఎన్నికలను జరిపేందుకు రెడీ అవుతున్నారు. మరోవైపు ఉద్యోగులు మాత్రం నిమ్మగడ్డ రమేష్ కుమార్ నేతృత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా లేరు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో చేరేందుకు కూడా ఎవరూ సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం హైకోర్టు తీర్పు పైన సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశముంది. ప్రస్తుతానికి స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో నిమ్మగడ్డ రమేష్ కుమార్ నెగ్గినట్లే. కానీ ప్రభుత్వం నిమ్మగడ్డ విషయంలో కఠినంగా ఉండటంతో ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది ఆసక్తికరంగా మారింది.

సుప్రీం కోర్టుకు సర్కార్

హైకోర్టు తీర్పుపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తులు చేస్తుంది. న్యాయనిపుణులతో ఇప్పటికే చర్చించిన ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లనుంది. కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతుండటం, నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వంతో కనీస సంప్రదింపులు జరపకుండా షెడ్యూల్ ను విడుదల చేయడంపై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఎన్నికల విధులు నిర్వహించేందుకు సుముఖంగా లేరన్న విషయం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లనుంది. ఈ మేరకు న్యాయవాదులు సుప్రీంకోర్టులో పిటీషన్ ఫైల్ చేయడానికి సిద్దమయ్యారు.

## రూటు మార్చిన ఎర్రచందనం స్మగ్లర్లు

**శ్రీకాళహస్తి జనవరి 22, (ప్రజాపాలన) :** తిరుపతి-పీలేరు మార్గంలోని అడవుల్లో నుంచి వస్తూ పలు సార్లు పట్టుబడిన ఎర్రచందనం స్మగ్లర్లు ఈసారి ఏర్పేడు మార్గాన్ని ఎంచుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న డీఎస్పీ వెంకటయ్య ఆ మార్గం వైపు దృష్టి సారించారు. దీంతో గురువారం రాత్రి ఆర్ ఎస్ ఐ లింగాధర్ బృందాన్ని ఏర్పేడు అటవీ ప్రాంతానికి పంపించారు. శుక్రవారం తెల్లవారుజామున ఆరుగురు వ్యక్తులు కృష్ణాపురం బీట్ లోని అడవుల్లోకి ప్రవేశిస్తుండగా గమనించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించగా తమవద్ద ఉన్న బ్యాగులను వదిలి పారిపోయారు. బ్యాగులు చూడగా అందులో దుస్తులతో పాటు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు కనిపించినట్లు డీఎస్పీ వెంకటయ్య తెలిపారు. అందులో తూనిక యంత్రం, భక్తుడిలా వేషం మార్చడానికి కాషాయ రంగు తువ్వాలు, చెట్లు కొట్టిన తరువాత చెక్కడానికి ఉపయోగించే బ్లేడ్ లు, ఆహార పదార్థాలు కూడా లభించాయన్నారు. లభించిన వస్తు వులను బట్టి వీరు తమిళనాడు వా సులుగా గుర్తించి నట్లు తెలిపారు. వీరి కోసం అడవుల్లో గాలిస్తున్నట్లు తెలిపారు.

## ఉమా... సైలెంట్...



**విజయవాడ, జనవరి 22, (ప్రజాపాలన) :** కృష్ణాజిల్లాలో కీలక టీడీపీ నాయకుడిగా చక్రం తిప్పిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు పరిస్థితులు అనుకూలించడం లేదని అంటున్నారు పరిశీలకులు. పార్టీ అధికారంలో ఉండగా.. చక్రం తిప్పిన ఆయన.. తన సామాజికవర్గంతో పాటు దాదాపు అన్ని వర్గాల వారికీ అందనంత ఎత్తుకు ఎదిగిపో యారనే భ్రమల్లో బతికారని అంటున్నారు. ఫలితంగా పార్టీలో ప్రతి ఒక్కరికీ ఆయన శత్రువు అయ్యారు. చంద్రబాబు తనకు కీలక బాధ్యతలు అప్పగించారు (పట్టిసీమ నిర్మాణం, పోలవరం బాధ్యతలు) కనుక ఇక తానే నెంబర్ 2,3,4 అనుకుంటూ నెంబర్ల రాజకీయం చేశారు. దీంతో ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా ఆయన లెక్కచేయలేదు. పార్టీలో జిల్లాలో చూస్తే ఎంతో మంది సీనియర్లు ఉన్నా చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ దేవినేని ఉమాకే ప్రయారిటీ ఇవ్వడంతో ఆయన ఆడిందే ఆట.. పాడిందే పాటగా రెచ్చిపోయారు. ఇక ఇటు నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోలేదు. ఫలితంగానే దేవినేని ఉమా.. గత ఎన్నికల్లో గట్టి పట్టున్న మైలవరంలో పరాజయం పాలయ్యారనే అభిప్రాయం ఉంది. ఇక, పార్టీ ఓటమి తర్వాత దూకుడుగా ముందుకు వెళ్లినా.. ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. ఇక, ఆ తర్వాత పార్టీలో పదవులు ఇచ్చినా తొలి జాబితాల్లో దేవినేనికి ఎలాంటి పదవీ దక్కలేదు. ఇక, ఆ తర్వాత మాత్రం కీలక పదవిని దక్కించుకున్నారు. ఇతర పార్టీలతో సమన్వయం చేసే బాధ్యతను ఉమాకు అప్పగించారు చంద్రబాబు. దీంతో తన దూకుడును అందరూ యాక్సెప్ట్ చేస్తారని దేవినేని ఉమా భావించారు. కానీ, అదేంటో ఇప్పుడు కూడా ఆయనను ఎవరూ పట్టించుకోవడం లేదు. మీడియా మీటింగులు పెట్టినా.. ఆయన పక్కన కూర్చునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదట. దీంతో ఒంటరిగానే దేవినేని ఉమా ప్రెస్ మీట్లు పెట్టుకుంటున్నారు. ఇప్పుడు కృష్ణా టీడీపీలో ఇదే హైలెట్. ఇక, జిల్లా పర్యటనలకు కూడా చోటా నేతలను వెంటేసుకుని తిరుగుతున్నారే తప్ప.. కొంత పేరున్న నాయకులు ఎవరూ దేవినేని ఉమావెంటఉండడం లేదు. మరి ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న ఉమాకు ఇతర పార్టీలతో టీడీపీని సమన్వయం చేసే బాధ్యతలను అప్పగించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. పార్టీలో ఉన్నవారితోనే రెండు నిమిషాలు మాట్లాడలేని దేవినేని ఉమా ఇతర పార్టీల నాయకులతో ఎలా సమన్వయం చేసుకుంటారని సీనియర్లు సైతం ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు.. తాను చెప్పేది తప్ప ఎదుట వ్యక్తి అభిప్రాయం వినడానికి ఇష్టపడరనే విమర్శలు కూడా ఉన్న దేవినేని ఉమాను ఎవరు మాత్రం విశ్వసిస్తారు ? అనేది కూడా వీరు అడుగుతున్న ప్రశ్న. మొత్తానికి దేవినేని ఉమా పరిస్థితి అడకత్తెరలో పోక మాదిరిగా తయారైందని అంటున్నారు పరిశీలకులు.

# తెలుగుదేశంలో గొడవలు... అంబటికి ప్లస్


**గుంటూరు, జనవరి 22, (ప్రజాపాలన) :** పిల్లి పోరు.. పిల్లి పోరు.. పిట్ట తీర్చింది.. అనే సామెత టీడీపీలో నిజమవుతోందని అంటున్నారు పరిశీలకులు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి రోజుకో రకంగా మారుతోంది. ఇక్కడ పార్టీ బాధ్యతలను ఎవరికీ అప్పగించేలేదు. అయితే ఇక్కడ పార్టీ బాధ్యతలు తమకు కావాలంటే తమకు కావాలంటూ టీడీపీలో నేతలు రోడ్డెక్కుతున్నారు. ఇది వర్గపోరుకు ప్రాధాన్యం ఇస్తోంది. నిజానికి ఈ ఇంచార్జ్ సీటును దివంగత కోడెల కుమారుడు శివరామకృష్ణకు ఇవ్వాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. అయితే.. ఆయనతో ఇక్కడి లోకల్ కేడర్ తీవ్రంగా విభేదిస్తోంది. ఆయన తప్ప.. అనే మాటను బలంగా వినిపిస్తున్నారు లోకల్ నాయకులు. కోడెల శివరాం విషయంలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. శివరాం వ్యవహారాల వల్ల వ్యక్తిగతంగా కోడెల కుటుంబాని కన్నా.. పార్టీకి ఎక్కవ నష్టం జరిగిందని క్యాడర్ భావిస్తోంది. దీంతో శివరాంను వ్యతిరేకిస్తూ.. నియోజకవర్గంలో మరోవర్గంగా ఉన్న మన్నెం శివనాగ మల్లేశ్వరావు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2019 లోనే కోడెలకు సీటు ఇవ్వొద్దని డిమాండ్ చేసిన మల్లిబాబు.. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారు. ఈసారి సత్తెనపల్లి సీటు తనే సాధించాలనే గట్టి ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ఏ పిలుపు ఇచ్చినా.. తన కటౌట్లతో రంగంలోకి దిగిపోతున్నారు. ఇక, శివరాంను వ్యతిరేకించే వర్గం కూడా ఈయనతో జట్టు కట్టింది. ఇక



కోడెల హయాంలో నాగమల్లేశ్వర రావును ఎన్నో ఇబ్బందులు పెట్టారు. ఇక చంద్రబాబు సైతం ముందుగా ఇక్కడ పార్టీ పగ్గాలు కోడెల వారసుడికి ఇవ్వకూడదని అనుకున్నా? కోడెల ఫ్యామిలీని పక్కన పెట్టారన్న పేరు జిల్లాలో ఎక్కువుగా వినిపిస్తోన్నందున ఆయన వెనక్కు తగ్గారు. ఇక నియోజకవర్గంలో ఎప్పటి నుంచో ఉన్న రాయపాటి వర్గం కూడా ఛాన్స్ కోసం వెయిట్ చేస్తోంది. దీంతో సత్తెనపల్లి పార్టీ పగ్గాల విషయంలో ఏం తేల్చకుండా నాన్చుతూ వస్తున్నారు. ఇది టీడీపీలో వర్గ పోరుకు దారితీసి.. తటస్థంగా ఉన్న నాయకులు ఎవరికి మద్దతు పలకాలో తెలియక తల పట్టుకున్నారని అంటున్నారు పరిశీలకులు. మరోవైపు.. ఇక్కడ నుంచి విజయం సాధించిన వైసీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబుపై అసహనం ఉంది.


ఆయన అభివృద్ధి కన్నా.. వ్యక్తిగత రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే వాదన బలంగా ఉంది. అయితే.. టీడీపీ బలంగా లేకపోవడం, ఉన్న నేతలు కూడా వారిలో వారు కలహాలకు దిగుతుండడంతో అంబటి నిశ్చితంగా రాజకీయాలు చేస్తున్నారు. ఈ పరిణామాలు.. రాజకీయంగా టీడీపీకి సెగ పుట్టిస్తుండగా.. వైసీపీలో మాత్రం సంతోషం పుట్టిస్తోందని చెబుతున్నారు. మొత్తంగా టీడీపీలో నేతల మధ్య సఖ్యత తీసుకువచ్చి.. ఎవరికో ఒకరికి బాధ్యతలు అప్పగిస్తే.. ఈ రగడకు తెరపడి.. పార్టీ పుంజుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. మరి బాబు ఆదిశగా నిర్ణయం తీసుకుంటారో లేదో చూడాలి.

## ఎన్టీఆర్30' అయ్యే వరకు రామ్ ఆగుతాడా ఏంటీ?




ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా రూపొందిన 'రెడ్' సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాకు పర్వాలేదు అన్నట్లుగా వసూళ్లు నమోదు అయ్యాయి. రెడ్ సినిమా పూర్తి అయ్యి చాలా కాలం అయ్యింది. లాక్ డౌన్ టైమ్ లో చాలా ఫ్రీ టైమ్ దొరికింది అయినా కూడా రామ్ కొత్త సినిమాకు కమిట్ అయిన దాఖలాలు కనిపించడం లేదు. ఆయన మనసులో త్రివిక్రమ్ మూవీ ఉందని దాని కోసం వెయిట్ చేస్తున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. స్రవంతి రవికిషోర్ అంటే త్రివిక్రమ్ కు చాలా గౌరవం అనే విషయం తెల్సిందే. ఆ గౌరవంతో రామ్ తో ఒక సినిమాను త్రివిక్రమ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రామ్ మాట్లాడుతూ చర్చలు జరుగుతున్నాయని కూడా అన్నాడు. త్రివిక్రమ్ కు ఇప్పటికే ఎన్టీఆర్ 30 కమిట్ మెంట్ ఉంది. ఆ సినిమా పూర్తి అవ్వడానికి కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. ఆలోపు రామ్ మరో సినిమాను చేసేసి త్రివిక్రమ్ కోసం రెడీగా ఉండవచ్చు. కాని రామ్ ఆలోచన చూస్తుంటే కాస్త గ్యాప్ తీసుకుని డైరెక్ట్ గా త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయాలని భావిస్తున్నట్లుగా అనిపిస్తుంది. మరో సినిమా కమిట్ అయితే కాస్త అటు ఇటు అయ్యి త్రివిక్రమ్ అడిగిన సమయంకు డేట్లు ఇవ్వలేకుంటే మళ్లీ ఆయన ఎదురు చూడాల్సి వస్తుంది లేదంటే మొత్తం ప్రాజెక్ట్ పక్కకు వెళ్లిపోయే అవకాశం ఉంది. ఈ కారణాల వల్ల రామ్ ప్రస్తుతానికి కొత్త సినిమా ఆలోచన చేయడం లేదు. మళ్లీ త్రివిక్రమ్ తో చర్చించిన తర్వాత ఏమైనా తన నిర్ణయంలో మార్పు చేసుకుంటా డేమో చూడాలి. ఎన్టీఆర్ 30 మూవీ ఖచ్చితంగా ఈ ఏడాదిచివరివరకు పట్టే అవకాశంఉంది. కనుక వచ్చే ఏడాది వర కు రామ్ ఖాళీగానే ఉంటాడా లేదం టే మరో దర్శకుడితో కమిట్ అయ్యి ఆ తర్వాత త్రివిక్రమ్దర్శకత్వంలో సినిమాను తీసుకుంటాడా అనేది చూడాలి.

## కృష్ణ కృష్ణ.. పుట్టినరోజున ఆ బికినీ షోలేమిటో?




బాలీవుడ్ కండల హీరో టైగర్ ష్రాఫ్ సోదరి కృష్ణ ష్రాఫ్ అన్నలానే పర్ఫెక్ట్ జిమ్నాస్ట్ అన్న సంగతి తెలిసిందే. నిరంతరం జిమ్ లో గంటల తరబడి కసరత్తులు చేస్తూ అన్న టైగర్ తోనే పోటీపడుతుంది. ఇక మరో కండరగండడు ఎబాన్ తో డేటింగ్ కూడా చేసింది. బాలీవుడ్ హాటెస్ట్ గాల్స్ జాబితాలో ఉన్న కృష్ణ ష్రాఫ్ పర్ఫెక్ట్ టోన్డ్ ఫిట్ బాడీతో ఫ్యాన్స్ కి అదిరిపోయే ట్రీటిస్తుంది. ఇంతకుముందు కృష్ణ బికినీ బీచ్ సెలబ్రేషన్స్ .. బోయ్ ఫ్రెండ్ తో బెడ్ రూమ్ రొమాన్స్ కి సంబంధించిన ఫోటోలు అంతర్జాలాన్ని షేక్ చేశాయి. తాజాగా తన 28వ బర్త్ డే జరుపుకుంటున్న వేళ కృష్ణా ష్రాఫ్ ఓ సెల్ఫీని సోషల్ మీడియాలో షేర్ చేయగా అది క్షణాల్లో అంతర్జాలంలో వైరల్ అయిపోయింది. ఇందులో ఆల్మోస్ట్ బికినీ లో కనిపించిన కృష్ణ తన కండలు తిరిగిన శరీరాన్ని బయల్పరిచింది. ఇక ఆ ఒంటిపై టాట్టూలన్నీ హైలైట్గా కనిపిస్తున్నాయి. గురువారం నాటికి 28 ఏళ్లు. బర్త్ డే వేళ బికినీలో తన మెరిసే ఆబ్స్ సెక్సీ ఫోటోను షేర్ చేసింది. ఈ ఫోటోలో కృష్ణ ష్రాఫ్ ఒక గదిలోని అద్దం ముందు సెల్ఫీ క్లిక్చేస్తూ కనిపించింది. 28 నాకు.. బాగా కనిపిస్తోంది. ఎ బర్త్డే సూట్ అంటూ వ్యాఖ్యను జోడిం చింది. ఈ ఫోటోపై టైగర్ ష్రాఫ్ మాజీ గాళ్ ఫ్రెండ్దిశా పటానీ వరుసఫైర్ ఎమోజీలను జోడించింది. నా అందమైన కుమార్తెకు పుట్టినరోజు శుభాకాంక్షలు... ప్రతి కోణంలోనూ అందంగా ఉన్నావు... నేను నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తున్నాను.. అంటూ కృష్ణ ష్రాఫ్ తల్లిగారైన అయేషా ష్రాఫ్ ఎమోషన్కి గుర య్యారు. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండు. మీ తదుపరి సెలవుదినం జీవితంలో ఎక్కడ ఉండాలో మాత్రమే మీరు నొక్కి చెప్పవచ్చు.. అంటూ టైగర్ ష్రాఫ్ తన పోస్ట్లో రాశారు. కృష్ణ ష్రాఫ్ 2019 లో బోయ్ ఫ్రెండ్ ఎబాన్ హయామ్స్ నుంచి విడిపోయారు. గత నెలలో కృష్ణ ష్రాఫ్ తన .. చెఫ్ నుస్రెట్ గోక్సే అకా సాల్ట్ బే చిత్రాన్ని తన రెస్టారెంట్ నుండి పోస్ట్ చేసి.. దానికి ఆసక్తికర శీర్షికను పెట్టారు. బే సమయం అంటూ.. ఆమె పోస్ట్పై స్పందిస్తూ సిడ్నీలో నివసించే ఎబా న్ హైమ్స్ ఇలా వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఆ జంట కొన్ని వారా ల్లోనే విడిపోయారు. నవంబరులో కృష్ణ ష్రాఫ్ తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో ఎబాన్ హైమ్స్తో విడిపోతు న్నట్లు ప్రకటించారు. ఆమె ఇన్స్టా గ్రామ్ ఫీడ్ నుండి ఎబాన్ పోస్ట్ లను తొలగిం చింది. దయచేసి నన్ను ఎబాన్ తో కలపొద్దు.. మేము ఇకపై కలిసి లేము అని అభిమానులకు వెల్లడించింది.

## పడి లేచిన వాడితో పందెం.. చాలా ప్రమాదకరం..!





టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య ప్రస్తుతం ఆర్చరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా "లక్ష్య" లో నటిస్తున్న విషయం తెలిసిందే. శౌర్య కెరీర్లో 20వ చిత్రంగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ కి ధీరేంద్ర సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సోనాలి నారంగ్ సమర్పణలో వెంకటేశ్వర సినిమాస్ మరియు నార్త్ స్టార్ ఎంటెర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై నారాయణ్ దాస్ కె నారంగ్ – పుష్కర్ రామ్మోహన్ రావు – శరత్ మరార్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లక్ష్య' ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నేడు శుక్రవారం నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ని చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'చాలా మందికి ఆడితే గుర్తింపు వస్తుంది.. కానీ ఎవడో ఒకడు పుడతాడు.. ఆటకే గుర్తింపు తెచ్చేవాడు' అని జగపతి బాబు చెప్పే డైలాగ్ తో టీజర్ ప్రారంభమైంది. పార్థు పాత్రలో నటించిన శౌర్య.. ఆర్చరీ ఆటకు గుర్తింపు తేవడం.. ఆర్చరీకి దూరం అవ్వడం.. మళ్ళీ తన లక్ష్యం కోసం పోరాడటం వంటివి ఇందులో చూపించారు. 'పడి లేచిన వాడితో పందెం వేయడం చాలా ప్రమాదకరం' అంటూ వచ్చి న 'లక్ష్య' టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో శౌర్య కండలు తిరిగిన దేహంతో కనిపించడంతో పాటు విభిన్న గెటప్స్ లో కనిపిస్తున్నాడు. ఇందు లో శౌర్య కి జోడీగా కేతిక శర్మ నటిస్తోంది. 'లక్ష్య' ఇండియాలో ఆర్చరీ నేపథ్యంలో రూపొందుతున్న మొట్ట మొదటి సినిమా. ఈ చిత్రానికి కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## చరణ్ అభిమానులూ సాధించేశారు




ఈమధ్య స్టార్ హీరోల అభిమానులు యూట్యూబ్ రికార్డులను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. రికార్డు స్థాయి వ్యూస్తో పాటు లైక్స్ మరియు కామెంట్స్ను కూడా లెక్కించుకుని సంబరపడుతున్నారు. మా హీరో సినిమాకు రికార్డు వ్యూస్ వచ్చాయంటే మా హీరో వీడియోకు రికార్డు స్థాయి లైక్స్ వచ్చాయంటున్నారు. ఇక మా వీడియోకు అత్యధిక కామెంట్స్ వచ్చాయని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారు. మొత్తానికి యూట్యూబ్ రికార్డుల హడావుడి మామూలుగా లేదు. ఈమధ్య లైక్స్ మరియు కామెంట్స్ మిలియన్ మార్క్ పై అభిమానులు ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ వీడియో కు భారీ లైక్స్ మరియు కామెంట్స్ వచ్చాయి. రెండు కూడా మిలియన్ దాటాయి. అయితే అంతకు ముందు వచ్చిన రామ్ చరణ్ వీడియోకు మాత్రం అప్పుడు లైక్స్ మరియు కామెంట్స్ విషయంలో అభిమానులు పెద్దగా పట్టింపు లేకపోవడంతో లైట్ తీసుకున్నారు. దాంతో కామెంట్స్ మరియు లైక్స్ రామ్ చరణ్ వీడియోకు తక్కువే వచ్చాయి. వ్యూస్ విషయంలో మాత్రం దుమ్ము రేపింది. ఎన్టీఆర్ వీడియో లైక్స్ మరియు కామెంట్స్ మిలియన్ మార్క్ చేరిన నేపథ్యంలో రామ్ చరణ్ వీడియోను కూడా అదే రేంజ్ లో లేపాలని అభిమానులు అనుకున్నారు. వారు అనుకున్నట్లుగానే కామెంట్స్ సంఖ్యను మిలియన్ కు చేర్చారు. విడుదలైన ఇన్ని నెలలు అయినా ఇంకా భారీ ఎత్తున వ్యూస్ మరియు కామెంట్స్ లైక్స్ వస్తున్నాయి. తాజాగా కామెంట్స్ సంఖ్య మిలియన్ కు చేరడంతో ఇప్పుడు వారి దృష్టి లైక్స్ పై పడింది. రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ వీడియో లైక్స్ ప్రస్తుతానికి మిలియన్ కు లక్షన్నర తేడా ఉంది. కనుక ఖచ్చితంగా చరణ్ అభిమానులు అది కూడా సాధిస్తారు అనిపిస్తుంది. మొత్తానికి మెగా అభిమానులు పట్టుదలతో యూట్యూబ్ రికార్డులను సాధించేం దుకు ప్రయత్నిస్తున్నారు.

## కసిగా ఉన్న శీను ఇక్కడ ఏదీ ముట్టుకోడట



టాలీవుడ్లో బెస్ట్ డెబ్యూ హీరో ఎవరు? అన్నది లెక్కలు తీస్తే.. తొలిగా వినిపించే పేరు ఏ అగ్ర హీరో వారసుడో అనుకుంటే పొరపాటే... రామ్ చరణ్ కంటే ఘనమైన ఎంట్రీ ఇచ్చి షాకిచ్చాడు బెల్లంకొండ శ్రీను. తన పరిధికి మించి లావిష్ సెట్లు.. భారీ పెట్టుబడి.. ఎవరికీ దొరకని క్రేజీ స్టార్ డైరెక్టర్ అతడిని లాంచ్ చేయడంతో ఆ తర్వాత అతడి కెరీర్ పరంగా వెనుదిరిగి చూసే పనే లేకుండా పోయింది. ప్రస్తుతం పరిశ్రమలో జయాపజయాలతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న యువహీరోగా బెల్లకొండ సురేష్ వారసుడు బెల్లంకొండ శ్రీను పేరు మార్మోగుతోంది. యాక్షన్ హీరోగా తనని తాను ఎలివేట్ చేసుకున్న శ్రీను .. ప్రస్తుతం ఛత్రపతి రీమేక్ తో బాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నందున అతడి పేరు ఉత్తరాదినా మార్మోగుతుందన్న అంచనా ఉంది. తనని అల్లుడు శీనుగా ఇంట్రడ్యూస్ చేసిన వీవీ వినాయక్ అతడి బాలీవుడ్ డెబ్యూకి దర్శకత్వం వహించే బాధ్యతను స్వీకరించారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పూర్తి స్థాయిలో సాగుతోంది. అల్లుడు అదుర్స్ సంక్రాంతి బరిలో రిలీజ్ చేసిన శ్రీనివాస్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీపైనే దృష్టి సారించాడని తెలిసింది. అయితే ఇప్పటివరకూ మరో తెలుగు చిత్రానికి సంతకం చేయకపోవడానికి కారణాలపైనా మాటా మంతీ సాగుతోంది. ఓ ఇన్ సైడ్ సోర్స్ ప్రకారం.. శ్రీను తన బాలీవుడ్ అరంగేట్రం పూర్తయ్యేవరకూ వేరొకటి ముట్టుకోడట. ఏ తెలుగు చిత్రానికి సంతకం చేయడట. బాలీవుడ్ డెబ్యూని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం వల్లనే అతడు వేరొక ఆలోచన చేయడం లేదని తెలిసింది. హిందీ ఆడియెన్ కి తగ్గట్టు తనను తాను సర్వం సిద్ధం చేసుకోవాలని తన బిగ్ డ్రీమ్ని సజావుగా నెరవేర్చుకోవాలని భావిస్తున్నాడు. అతను బాలీవుడ్లో నిరూపించుకోవాలన్న కసితో ఉన్నాడని సమాచారం రివీలైంది.

## మిల్కీ టోన్డ్ బాడీ వెనక టాప్ సీక్రెట్స్ లీక్



మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా శ్రీ అనే సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టింది. దాదాపు దశాబ్దంన్నర కెరీర్ ముగిసింది. ఈ జర్నీ అలా విజయవంతంగా కొనసాగుతూనే ఉంది. ఏజ్ పెరిగే కొద్దీ అవకాశాలు తగ్గుతాయి. కానీ అందుకు రివర్సులో తమ్మూ వరుసగా క్రేజీ అవకాశాల్ని అందుకుంది. 30 ప్లస్ ఉన్నా ఇప్పటికీ అదే పాలనురుగు దేహశిరులతో టోన్డ్ మిల్కీ అందాలతో యూత్ ని అదే పనిగా ఊరిస్తోంది. అయితే ఇంతందం వెనక అసలు రహస్యం ఏమిటి? అన్నది ఆరా తీస్తే తెలిసిన సంగతులివీ.. తమన్నా నిరంతరం జిమ్ లో గంట పైగానే శ్రమిస్తుంది. ఇదిగో ఇలా లైట్ వెయిట్ జిమ్ చేస్తుంది. డంబెల్స్ తక్కువ బరువులు ఉన్నవి పదే పదే రిపీటెడ్ గా చేస్తుంది. దాని వల్ల టోన్డ్ లుక్ ఎక్కడా మిస్సవ్వదు. వామప్ ఎక్సర్ సైజులతో పాటు హెవీ వెయిట్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. మంచి నీళ్లు తాగడం... తేలికగా జీర్ణమయ్యే ఆహారం తినడం కూడా ఇందులో ఒక భాగం. ఇక శరీర కాంతి మిస్సవ్వకుండా మేకప్ పరమైనవి ఖరీదైన ఉత్పత్తులనే కొనుగోలు చేస్తుంది. ఇక మేకప్ మేన్కి మెయింటెనెన్సకి లక్షల్లోనే ఖర్చు చేస్తుంది. ఇన్ని రహస్యాలు లీకయ్యాక దీనిని ఫాలో చేస్తే తప్పేమీ కాదు సుమీ! మిల్కీ అందా లతో టోన్డ్ బాడీతో నిగనిగలాడాలంటే ఆమాత్రం శ్రమించక తప్పదు. గోపీచంద్ సరసన సీటీ మార్.. అనే చిత్రంలో నటిస్తున్న తమన్నా వరుసగా పలు చిత్రాలకు కమిటైంది. ఇటీవలే ఆన్ లొకేషన్ తమన్నా బస్ ని నడిపి షాకిచ్చిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఎస్.ఎం.ఎస్ ట్రావెల్ బస్సు నడిపిస్తున్న వీడియో వైరల్ అయ్యింది. తమన్నా ఈ చిత్రంలో కబడ్డీ టీమ్ కోచ్గా కనిపించనుంది. సంపత్ నంది సీటీమార్ కి దర్శక త్వం వహిస్తున్నారు.

## సోనాల్ బెడ్ రూమ్ కులుకుల వెనక కథలు



మెరుపులా మెరిసి మాయమైన కథానాయికల్లో సోనాల్ పేరు కూడా ఉంది. ఆదుకునే హీరోలు దర్శకులు ఉన్నా ఎందుకనో రేసులో వెనకబడిపోయింది. హ్యాపీడేస్ రాహుల్ సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బాలయ్య సరసన వరుస చిత్రాల్లో నటించింది. మాస్ డైరెక్టర్ బోయపాటి వరసగా తన సినిమాల్లో ఛాన్సులు ఇచ్చారు. అయినా కెరీర్ పరంగా ఎందుకనో ఆశించిన స్థాయికి ఎదగడంలో చతికిలబడింది. రామ్ పండగచేస్కోలో ఛాన్స్ దక్కినా అది యావరేజ్. నందమూరి కాంపౌండ్ హీర్ కళ్యాణ్ రామ్ షేర్ అనే మూవీలోనూ నటించింది. డిక్టేటర్.. రూలర్ ఇవేవీ వర్కవుట్ కాలేదు. సోనాల్ ఎక్స్ పోజింగ్.. బికినీ ట్రీట్ ని కూడా ఇండస్ట్రీ మర్చిపోయింది. ఇటీవల ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ప్రయత్నిస్తోందట. అలాగే సోషల్ మీడియాల్లో వేడెక్కించే ట్రీట్ తో మేకర్స్ కి టచ్ లో ఉంది. తాజాగా సోనాల్ రివీల్ చేసిన పడకగది ఫోటో సెన్సేషన్గా మారింది. ఇందులో విరహ కన్యనే తలపిస్తూ సోనాల్ ఇచ్చిన ఫోజు వేడెక్కిస్తోంది. బెడ్ రూమ్ కులుకుల ఫోటో యూత్ గుండెల్లో మంటలు పెడుతోంది. అన్నట్టు ఇంతగా ట్రై చేస్తున్నా అటువైపు చూడరేం మన మేకర్స్....?

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com